PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 84, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 15 - మే - 2026, వెల రూ.5/-



## ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం.. 54 మంది మృతి

- ఉత్తరప్రదేశ్‌లో పెను తుపాను సృష్టించిన బీభత్సం
- ఈదురు గాలులు, వర్షానికి 54 మందికి పైగా మృతి
- ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మృత్యువాత
- చెట్లు కూలి, గోడలు పడి పలువురి దుర్మరణం
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం

# రాయలసీమ ఇకపై 'రక్షణ సీమ'...

- ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఏపీలో నవ శకం
- రాయలసీమను డి హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వ భారీ అడుగులు
- పుట్టపర్తిలో రూ.15,803 కోట్లతో ఏఎంసీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు
- డ్రోన్, డిఫెన్స్ రంగాల్లో మరో 12 కంపెనీల ప్రాజెక్టులకు శ్రీకారం
- వేల కోట్ల పెట్టుబడులతో పాటు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు




ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు నెలవైన రాయలసీమ, ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతోంది. స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి కేంద్రంగా నిలవనుంది. 'రతనాల సీమ'గా చరిత్రలో, 'ఉద్యాన సీమ'గా వర్తమానంలో

## ఇంధన పొదుపు... కాన్వాయ్ వదిలేసి బైక్ పై ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

- శాసన మండలికి బైక్‌పై వచ్చిన సీఎం ఫడ్నవీస్
- ఇంధన ఆదాపై ప్రధాని మోదీ పిలుపునకు స్పందన
- మంత్రుల కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్య సగానికి తగ్గింపు
- అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వ పొదుపు చర్యలు

మహారాష్ట్ర: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన తన అధికారిక నివాసం నుంచి విధాన్ భవన్‌కు బైక్‌పై ప్రయాణించారు. ఇంధనాన్ని ఆదా చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పిలుపు మేరకు, ఫడ్నవీస్ ఈ విధంగా తన వంతు సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు. శాసనమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు, ఫడ్నవీస్ బీజేపీ నేత, మంత్రి ఆశీష్ షెలార్‌తో కలిసి మిగతా.. 2లో

# వారానికి ఒక రోజు 'నో వెహికల్ డే' సైకిళ్ల వాడకాన్ని ప్రోత్సహించాలి

### వారంలో ఒక రోజు 'నో వెహికిల్ డే'... ఏపీ క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం

- "నా దేశం - నా బాధ్యత" పేరుతో ఏపీలో పొదుపు చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం
- మంత్రులు, ఎమ్మెల్యేలు కాన్వాయ్‌లు, విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని సీఎం ఆదేశం
- బంగారం కొనుగోళ్లు తగ్గించి, స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలని పిలుపు
- ఇది భయపెట్టడానికి కాదు, సంక్షోభాన్ని ఎదుర్కొనే ముందుజాగ్రత్త చర్య అని స్పష్టీకరణ



అమరావవతి: ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. "నా దేశం - నా బాధ్యత" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతా.. 2లో



## లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

### రెండేళ్లలో రూ. 84 వేలకోట్లు!

- రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విస్తరణ
- తెలంగాణాలో 2016 నుంచి జీవశాస్త్ర రంగం దాదాపు మూడు రెట్లు అభివృద్ధి చెందింది
- తెలంగాణను సమగ్రమైన ప్రపంచ పర్యావరణ వ్యవస్థగా సుస్థిరం చేస్తున్నాయి



## స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలి మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

- స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో చైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ

హైదరాబాద్: మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు మిగతా.. 2లో

## రిలయన్స్ గ్రూపులో ఆకాశ్ అంబానీకి కీలక పదవి

జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ



ఏప్రిల్ 9వ తేదీ నుంచి అందుబాటులోకి నియామకం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపిన జియో ప్లాట్‌ఫామ్స్

## డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన విజయ్ సర్కార్

- సీఎం విజయ్ కీలక నిర్ణయం.. తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్
- తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంపు



తమిళనాడు: తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం శుభవార్త అందించింది.

## ఏపీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల

### ఉత్తీర్ణత శాతం 93.29 శాతంగా నమోదు

9,990 మంది పరీక్షలు రాయగా 9,320 ఉత్తీర్ణులైనట్లు లోకేశ్ వెల్లడి
అధికారిక వెబ్ సైట్‌లో అందుబాటులో ర్యాంకు కార్డులు
వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు



అమరావతి: ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించే ఏపీ పీజీఈసెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమ వేదికల ద్వారా వీటిని విడుదల చేశారు. 9,990 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 9,320 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఉత్తీర్ణత శాతం 93.29 శాతంగా ఉంది. ర్యాంకు కార్డులు అధికారిక వెబ్ సైట్ https://cets.apsche.ap.gov.in/PGECET/PGECET/PGECET_HomePage.aspx లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టిక్కెట్ నెంబర్‌లను ఎంటర్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చు. ఈ పోర్టల్ నుంచి ఫలితాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఏపీ పీజీఈసెట్-2026లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు.



## ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ... చంద్రబాబు, లోకేశ్‌తో సంస్థ సీఈవో భేటీ

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి
- విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించనున్నట్లు వెల్లడి
- భారత్‌లోని కార్యకలాపాలకు ఏపీని టాలెంట్ హబ్‌గా గుర్తించిన ఉబెర్
- అమరావతి క్వాంటం టెక్నాలజీపై ఆసక్తి.. అధునాతన లాజిస్టిక్స్ కోసం వినియోగం
- టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలపై మంత్రి లోకేష్‌తోనూ విస్తృత చర్చలు

అమరావతి: ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబెర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. మిగతా.. 2లో

## నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్

### ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి

- పట్టణాభివృద్ధికి 'మెగా' నిర్ణయాలు
- ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు 'ఔటర్ రింగ్ రోడ్డు'
- మెగా గ్రోత్ కారిడార్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



హైదరాబాద్: ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాలను వృద్ధి కేంద్రాలుగా మార్చడంలో భాగంగా మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు మిగతా.. 2లో

## టెన్షన్ మధ్యే భారత్‌కు వంటగ్యాస్.. హార్ముజ్ జలసంధిని దాటిన రెండు ఎల్‌పీజీ నౌకలు



అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నడుమ భారత్‌కు ఇంధన నౌకలు
హార్ముజ్ జలసంధిని విజయవంతంగా దాటిన రెండు వంటగ్యాస్ నౌకలు
ఒక నౌక గుజరాత్‌లోని కాండ్లాకు.. మరొకటి మంగళూరుకు ప్రయాణం

# రిలయన్స్ గ్రూపులో ఆకాశ్ అంబానీకి కీలక పదవి

ఢిల్లీ: జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. రిలయన్స్‌కు చెందిన ఈ డిజిటల్ సేవల సంస్థ ఐపీవోకు వెళ్ళనుంది. ఈ నేపథ్యంలో ఆకాశ్ అంబానీని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఏప్రిల్ 9వ తేదీ నుంచి ఈ నియామకం అందుబాటులోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని మే 7వ తేదీన సమర్పించిన ఫైలింగ్ లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్ నెలలో ఐపీవోకు సంబంధించిన ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. టెలికం విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022 జూన్ నెలలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆకాశ్ అంబానీ నేతృత్వంలో జియో 2016లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.30 వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

# ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం.. 54 మంది మృతి

ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్‌లో నిన్న సాయంత్రం సంభవించిన పెను తుపాను తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షం, ధూళి, బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ విలయానికి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మృతుల సంఖ్య 54కి చేరింది. ఈ ప్రకృతి ప్రకోపానికి వందలాది చెట్లు నేలకూలాయి, ఇళ్లు దెబ్బతిన్నాయి, విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. అధికారిక లెక్కల ప్రకారం ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మరణించారు. భదోహీలో 15 మంది, మీర్జాపూర్‌లో 10 మంది, ఫతేపూర్‌లో 9 మంది, హర్దోయిలో ఇద్దరు, కాన్పూర్ దేహత్, కౌశాంబి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లోని హండియా, ఫూల్‌పూర్, సోరావ్, మేజా ప్రాంతాల్లో నష్టం తీవ్రంగా ఉంది. నగరంలోని పలు ప్రధాన రహదారులపై చెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పవిత్ర త్రివేణి సంగమం వద్ద యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన గుడిసెలు సైతం గాలి ధాటికి ధ్వంసమయ్యాయి. భదోహీ జిల్లాలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. సాయంత్రం 5 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, దట్టమైన ధూళి తుపానుతో చీకట్లు అలుముకున్నాయి. బలమైన గాలులకు ఇళ్ల పైకప్పులు, సోలార్ ప్యానెళ్లు కొట్టుకుపోయాయి. సురియావాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్గసేన్‌పూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ఆమె ముగ్గురు కుమార్తెలు చెట్టు కూలిన ఘటనలో మరణించడం పెను విషాదాన్ని నింపింది. బుదౌన్ జిల్లాలోనూ తుపాను తీవ్ర నష్టాన్ని కలిగించింది. బిసోలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుడిసె గోడ కూలి మౌసమి (10), రజని (9) అనే ఇద్దరు బాలికలు మృతి చెందారు. మరో ఘటనలో, తన తండ్రికి భోజనం తీసుకెళ్తున్న అన్షుల్ శర్మ (22) అనే యువకుడిపై చెట్టు విరిగిపడటంతో అక్కడికక్కడే మరణించాడు. ఓ ట్రక్కు డ్రైవర్ కూడా ఇలాంటి దుర్ఘటనలోనే ప్రాణాలు విడిచాడు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, మొబైల్ నెట్‌వర్క్‌లు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. నష్టం అంచనా ఇంకా కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న విద్యుత్, రవాణా వ్యవస్థలను పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయి.

## ఆ యూనిఫాం కనిపిస్తే ప్రజలకు ధైర్యం

# ఎన్డీఆర్ఎఫ్‌పై అమిత్ షా ప్రశంసలు

ఢిల్లీ: జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) తన 20 ఏళ్ల సేవలకు గానూ అత్యున్నత గౌరవాన్ని అందుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఎన్డీఆర్ఎఫ్ ప్రతిష్ఠాత్మక 'ప్రెసిడెంట్స్ కలర్' పురస్కారాన్ని స్వీకరించింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. గడిచిన రెండు దశాబ్దాలుగా నిస్వార్థ సేవతో ఎన్డీఆర్ఎఫ్ దేశ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొందని కొనియాడారు. ఈ వేడుకలో భాగంగా అమిత్ షా.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్‌ను సమీక్షించారు. దేశవ్యాప్తంగా విపత్తు ప్రతిస్పందన, సహాయక చర్యలు, మానవతా సేవలో ఆ దళం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. "ప్రెసిడెంట్స్ కలర్ పురస్కారం అందుకోవడం ఏ దళానికైనా గర్వకారణం. ఎన్డీఆర్ఎఫ్ తన 20 ఏళ్ల సేవ, ధైర్యం, పరాక్రమం, అంకితభావంతో ఈ గౌరవానికి సంపూర్ణంగా అర్హత సాధించింది. ఈ 20 ఏళ్ల ప్రస్థానం కేవలం విజయాలు, గుర్తింపులకు మాత్రమే పరిమితం కాలేదు. మీ కర్తవ్య దీక్షతో ఈ పురస్కారానికి మీరు న్యాయం చేశారు" అని అమిత్ షా అన్నారు. "ఎక్కడ విపత్తు జరిగినా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తమ యూనిఫాంలో అక్కడికి చేరుకోగానే, ప్రజలు ఊపిరి పీల్చుకుంటారు. తమను రక్షిస్తారనే నమ్మకం వారిలో కలుగుతుంది. కేవలం 20 ఏళ్లలోనే ఈ దళం 140 కోట్ల మంది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది" అని షా ప్రశంసించారు. ఎన్డీఆర్ఎఫ్ కేవలం మనుషుల ప్రాణాలనే కాకుండా, జంతువులను కూడా రక్షిస్తోందని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడం తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణపై హోం మంత్రిత్వ శాఖ విస్తృతంగా పనిచేస్తోందని, వడగాల్పులు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014 నుంచి విపత్తు నష్టాలను తగ్గించడమే కాకుండా సన్నద్ధత, ప్రతిస్పందన వ్యవస్థలను మెరుగుపరిచేందుకు కృషి జరుగుతోందన్నారు. "విపత్తుల్లో మరణాల సంఖ్యను సున్నాకు చేర్చే లక్ష్యం దిశగా మనం ఇప్పుడు అడుగులు వేయగల స్థితిలో ఉన్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏదైనా సైనిక లేదా పారామిలటరీ దళం అందించిన అసాధారణ సేవ, అంకితభావానికి గుర్తింపుగా 'నిషాన్' అని పిలిచే ఈ 'ప్రెసిడెంట్స్ కలర్' అవార్డును ప్రదానం చేస్తారు. ఈ చిహ్నాన్ని అధికారులు తమ యూనిఫాం ఎడమ చేతి స్లీవ్‌పై ధరిస్తారు. భవిష్యత్తులోనూ ఎన్డీఆర్ఎఫ్ మరింత శక్తితో దేశ ప్రజలను అన్ని రకాల విపత్తుల నుంచి రక్షిస్తుందన్న నమ్మకాన్ని అమిత్ షా వ్యక్తం చేశారు.

# టెన్షన్ మధ్యే భారత్‌కు వంటగ్యాస్..

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, పర్షియన్ గల్ఫ్ నుంచి భారత్‌కు వంటగ్యాస్ (ఎల్‌పీజీ) తీసుకువస్తున్న రెండు నౌకలు వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటాయి. ఈ పరిణామంతో ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఈ సముద్ర వాణిజ్య మార్గంలో ఇంధన రవాణా క్రమంగా పునరుద్ధరణ అవుతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. వివరాల్లోకి వెళితే... 'సిమి' అనే ఎల్‌పీజీ నౌక గురువారం ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. ఈ ప్రయాణ సమయంలో తన ట్రాన్స్‌పాండర్‌ను తాత్కాలికంగా స్విచ్ ఆఫ్ చేసినట్లు సమాచారం. ఈ నౌక ఖతార్‌లోని రాస్ లఫాన్ పోర్టు నుంచి గుజరాత్‌లోని కాండ్లాకు వస్తోంది. యూఏఈలోని రువాయిస్ రిఫైనరీ నుంచి వంటగ్యాస్‌తో బయలుదేరిన 'ఎన్వీ సన్‌షైన్' అనే మరో నౌక కూడా ఈ జలసంధిని దాటిన తర్వాత సిగ్నల్స్ నిలిపివేసింది. ఈ నౌక కర్ణాటకలోని మంగళూరు వైపు ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఇరాన్‌తో కాల్పుల విరమణ ప్రయత్నాలు 'లైఫ్ సపోర్ట్‌పై' ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతిపాదించిన శాంతి ఒప్పందంపై ఇరాన్ స్పందన 'పూర్తిగా ఆమోదయోగ్యం కాదు' అని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ తమ స్పందనను పంపింది. ప్రపంచ ముడిచమురు, ఎల్ఎన్‌జీ రవాణాలో అధిక భాగం హర్మూజ్ జలసంధి నుంచే జరుగుతుంది. ముఖ్యంగా భారత్‌కు అవసరమైన ఇంధన సరఫరాలో ఈ మార్గం చాలా కీలకం.

# ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ...

అమరావతి: ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబెర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులు, విస్తరణ అవకాశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. విశాఖపట్నంలోని తమ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను విస్తరించాలని ఉబెర్ యోచిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలకు అవసరమైన నైపుణ్యాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను ఒక బలమైన టాలెంట్ హబ్‌గా ఉబెర్ పరిగణించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, అమరావతిలో అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీస్ ఎకోసిస్టమ్‌పై ఉబెర్ ఆసక్తి కనబరిచినట్లు సీఎం వెల్లడించారు. ఈ సాంకేతికతను ఉపయోగించుకుని అధునాతన లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ అల్గారిథమ్‌లను అభివృద్ధి చేయాలని కంపెనీ భావిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. ఉబెర్ గ్లోబల్ లీడర్‌షిప్ బృందంతో జరిగిన విందు సమావేశంలో టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పట్టణ రవాణా భవిష్యత్తు వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తును తీర్చిదిద్దే గ్లోబల్ లీడర్లతో ఆలోచనలు పంచుకోవడం ఎంతో విలువైనదని లోకేష్ పేర్కొన్నారు. ఈ భేటీతో ఏపీలో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని నిపుణులు భావిస్తున్నారు.

## స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలి

మొదటి పేజి తరువాయి

స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు. సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు. సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు. తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

## నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య

# టెంపుల్ కారిడార్

మొదటి పేజి తరువాయి

ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఇందుకు అవసరమైన ఎస్టీపీలు డిజైన్ చేయాలని సీఎం ఆదేశించారు. రాబోయే ఎయిర్‌పోర్టులను దృష్టిలో ఉంచుకొని రోడ్లు నిర్మించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంలో సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఈవీలే లీజుకు తీసుకోవాలి..

ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలని, లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీలే ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలలో సోలార్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, పట్టణ కేంద్రంగా డెవలప్‌మెంట్ ప్లానింగ్ ఉండాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్స్, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు అర్బన్ ప్లానింగ్‌లో తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

### టెంపుల్ కారిడార్..

నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లలను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి కారిడార్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం కారిడాడ్ భవిష్యత్ తెలంగాణకు చాలా కీలకం అని సీఎం అన్నారు. ఎయిర్‌పోర్ట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

హైదరాబాద్: గత రెండేళ్లలో రూ.84,000 కోట్లకు పైగా పెట్టుబడుల మద్దతుతో, తెలంగాణ జీవ శాస్త్రాల పర్యావరణ వ్యవస్థ సుమారు 145 బిలియన్ డాలర్ల విలువను చేరుకోవడం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విస్తరణగా నిలిచింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ (టిఎల్ఎస్ఎఫ్) 7వ బోర్డు సమావేశంలో ఈ పరివర్తనాత్మక పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించారు. టిఎల్ఎస్ఎఫ్ సీఈఓ శక్తి ఎం. నాగప్పన్, తన దశాబ్ద కాల పదవీకాలంలో ఈ రంగం సాధించిన వృద్ధిపై సవివరంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మరియు పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబుల శక్తివంతమైన నాయకత్వంలో గడిచిన రెండేళ్లు ఒక కీలక మలుపు అని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణలో 2016 నుంచి జీవశాస్త్ర రంగం దాదాపు మూడు రెట్లు అభివృద్ధి చెందింది. దీనితో ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, మెడికల్ టెక్నాలజీ అండ్ హెల్త్ టెక్ ఆవిష్కరణలలో ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌లలో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది. ఒక విశేషమైన ఘనత ఏమిటంటే, ప్రపంచంలోని అగ్రగామి పది లైఫ్ సైన్సెస్ కంపెనీలలో తొమ్మిదింటికి చెందిన సాంకేతిక, ఆవిష్కరణ కేంద్రాలకు ఇప్పుడు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఘనత సాధించిన, యునైటెడ్ స్టేట్స్ వెలుపల ఉన్న ఏకైక ప్రాంతం ఇదే. పటిష్టమైన విధాన కార్యాచరణ విధానాలు, వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాలు మరియు లక్షిత సంస్థాగత నిర్మాణం వంటివి దీనికి కీలక చోదకాలుగా ఉన్నాయి. ఇవి తెలంగాణను సమగ్రమైన ప్రపంచ పర్యావరణ వ్యవస్థగా సుస్థిరం చేస్తున్నాయి. ఈ పరివర్తన దశలో అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను తీర్చిదిద్ది, విస్తరించడంలో చూపిన నాయకత్వానికి బోర్డు ఏకగ్రీవంగా సీఈఓ శక్తి ఎం. నాగప్పన్‌ను ప్రశంసించింది. ఆయన భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభినందనలను నమోదు చేసింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనను 'సలహాదారు (లైఫ్‌సైన్సెస్)'గా నియమించిందని, అలాగే ఆయన తెలంగాణ లైఫ్‌సైన్సెస్ ఫౌండేషన్ బోర్డులో కొనసాగుతారని బోర్డు పేర్కొంది.

## ఇంధన పొదుపు... కాన్వాయ్ వదిలేసి బైక్ పై

# ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

మొదటి పేజి తరువాయి

ఫడ్నవీస్ బీజేపీ నేత, మంత్రి ఆశీష్ షెలార్‌తో కలిసి బైక్‌పై వెళ్లారు. దాంతో ఫడ్నవీస్ భద్రతా సిబ్బంది కూడా ఆయనను బైక్ లపై అనుసరించారు. ఈ ప్రయాణంలో ఫడ్నవీస్ రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 350 (స్టెల్త్ బ్లాక్ కలర్) బైక్ ను ఉపయోగించారు. ఇదే స్ఫూర్తితో మరో మంత్రి నితేష్ రాణే సచివాలయానికి ఏకంగా నడిచి రావడం విశేషం. ఇంధన పొదుపు కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు కఠిన చర్యలను ప్రకటించింది. ఇందులో భాగంగా మంత్రుల కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని నిర్ణయించారు. అంతేకాకుండా మంత్రులు, ప్రభుత్వ అధికారుల విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వ శాఖలకు కేటాయించిన వాహనాలపైనా సమీక్ష జరుపుతామని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇంధనంతో పాటు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ముడి చమురు, గ్యాస్ దిగుమతుల కోసం భారత్ ఆ ప్రాంతంపైనే ఎక్కువగా ఆధారపడటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాయి.

# డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన విజయ్ సర్కార్

తమిళనాడు: తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం గురువారం శుభవార్త అందించింది. వారి కరవు భత్యాన్ని (డీఏ) 2 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో డీఏ 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన నేపథ్యంలో, అదే ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ డీఏ పెంపు వల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ.1,230 కోట్ల అదనపు భారం పడనుందని అధికారులు అంచనా వేశారు. అయినప్పటికీ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల నుంచి ఇది కొంత ఉపశమనం కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పెంచిన డీఏ, బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుంది.

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

హైదరాబాద్: నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

## రాయలసీమ ఇకపై 'రక్షణ సీమ'...

# ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఏపీలో నవ శకం

ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు నెలవైన రాయలసీమ, ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతోంది. స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి కేంద్రంగా నిలవనుంది. 'రతనాల సీమ'గా చరిత్రలో, 'ఉద్యాన సీమ'గా వర్తమానంలో నిలిచిన ఈ ప్రాంతం, భవిష్యత్తులో 'రక్షణ సీమ'గా సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో రక్షణ, డ్రోన్ రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు రాయలసీమ వేదిక కానుంది. ఇందులో భాగంగా, శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఏఎంసీఏ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది

పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు భూమిపూజ

దేశ రక్షణ వ్యవస్థలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టుకు పుట్టపర్తిలో పునాది రాయి పడనుంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీఓ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. సుమారు రూ.15,803 కోట్ల భారీ బడ్జెట్‌తో, 650 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, భారతదేశపు మొట్టమొదటి 5వ తరం స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను అభివృద్ధి చేస్తారు. స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్, సూపర్ క్రూయిజ్ వంటి అత్యాధునిక సామర్థ్యాలు ఈ యుద్ధ విమానాల ప్రత్యేకత. కేవలం తయారీనే కాకుండా, వాటి టెస్టింగ్ కూడా పుట్టపర్తిలోనే చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 7,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. దీనికి అనుబంధంగా వచ్చే ఇతర పరిశ్రమల ద్వారా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని, దీనికోసం ప్రభుత్వం మరో 400 ఎకరాలు కేటాయించింది.

డ్రోన్ సిటీ, ఇతర ప్రాజెక్టులతో సమగ్ర అభివృద్ధి

పుట్టపర్తి ప్రాజెక్టుతో పాటు, కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న 'డ్రోన్ సిటీ' ద్వారా దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలో రక్షణ, డ్రోన్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు మరో 12 ప్రాజెక్టులకు కూడా శుక్రవారం శంకుస్థాపన జరగనుంది. వీటిలో 4 డిఫెన్స్ ప్రాజెక్టులు కాగా, 8 డ్రోన్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా అదనంగా రూ.4,145 కోట్ల పెట్టుబడులు, 6,071 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మరో 12 ప్రాజెక్టుల వివరాలు:

కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్: రూ.1430 కోట్ల పెట్టుబడి, 565 మందికి ఉపాధి, భారత్ డైనమిక్స్ లిమిటెడ్: రూ.489 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉపాధి, హెచ్ఎఫ్ సీఎల్: రూ.1040 కోట్ల పెట్టుబడి, 870 మందికి ఉపాధి, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్: రూ.500 కోట్ల పెట్టుబడి, 2050 మందికి ఉపాధి, అల్గోబాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.34 కోట్ల పెట్టుబడి, 52 మందికి ఉపాధి, డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.255 కోట్ల పెట్టుబడి, 850 మందికి ఉపాధి, డ్రోన్ ల్యాబ్ టెక్నాలజీస్: రూ.5 కోట్ల పెట్టుబడి, 14 మందికి ఉపాధి, హెచ్ సి రోబోటిక్స్: రూ.100 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉపాధి, సెన్స్ ఇమేజ్ టెక్నాలజీస్: రూ.68 కోట్ల పెట్టుబడి, 45 మందికి ఉపాధి, ఎయిర్ పేస్ ఇండస్ట్రీస్: రూ.100 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉపాధి, జేడీకే ఫ్లై డ్రోన్ వరల్డ్: రూ.114 కోట్ల పెట్టుబడి, 350 మందికి ఉపాధి, లాట్రిక్ ఎయిరో స్పేస్: రూ.10 కోట్ల పెట్టుబడి, 125 మందికి ఉపాధి, ఈ ప్రాజెక్టులు మడకశిర, దొనకొండ, నెల్లూరు, కర్నూలు డ్రోన్ సిటీల్లో ఏర్పాటవుతాయి.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్... ఉదయం 08:15: క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరతారు. ఉదయం 09:45: పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 10:15: రోడ్డు మార్గం ద్వారా భూమిపూజ కార్యక్రమ వేదికకు చేరుకుంటారు. ఉదయం 10:15 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు: ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు, ఇతర 12 రక్షణ, డ్రోన్ పరిశ్రమల భూమిపూజ కార్యక్రమాల్లో రక్షణ మంత్రితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 02:20: తిరిగి అమరావతిలోని నివాసానికి చేరుకుంటారు. మొత్తం మీద, ఈ భారీ ప్రాజెక్టులతో రాయలసీమ పారిశ్రామిక ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఇలాంటి భారీ పరిశ్రమల ఏర్పాటుతో వెనుకబడిన ప్రాంతమనే ముద్రను చెరిపేసి, 'రక్షణ సీమ'గా సరికొత్త చరిత్రను లిఖించబోతోంది.

## తెలుగు రాష్ట్రాల్లో.. మూడో దశ

# 'ఎస్ఐఆర్'కు ఈసీ ప్రకటన

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో.. మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఈ ప్రకటనలో తెలుగు రాష్ట్రాలతో కలిపి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం మధ్యాహ్నం అధికారికంగా ప్రకటించింది. ఫేజ్-3 ప్రక్రియ కోసం 3.94 లక్షలకుపైగా బూత్‌స్థాయి అధికారుల్ని నియమించింది. ఏపీలో జులై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు ఓటర్ల ముసాయిదా జాబితా.. ఏపీలో సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటించనుంది. అదే విధంగా తెలంగాణలో జులై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఓటర్లు ముసాయిదా.. తెలంగాలో అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనుంది. 46,397 మంది బూత్ లెవెల్ ఆఫీసర్స్ నియామకం, 68,868 మంది బూత్ లెవెల్ ఏజెంట్స్, మే 12 నాటికి 4,16,16,061 మంది ఓటర్లు, జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటికి వెళ్లి ఓట్లు తనిఖీ చేయనున్న బిఎల్ఓలు, జూన్ 14 పోలింగ్ కేంద్రాల రేషన్నలైజేషన్, జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల, జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్, అభ్యంతరాల స్వీకరణ, జూలై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు క్లెయిమ్ అభ్యంతరాల పరిష్కారం, సెప్టెంబర్ 22న ఓటర్ల తుది జాబితా విడుదల

తెలంగాణలో ఎస్ఐఆర్ షెడ్యూల్.. 35,985 మంది బూత్ లెవెల్ ఆఫీసర్స్ నియామకం, 25,886 మంది బూత్ లెవెల్ ఏజెంట్స్, మే 12 నాటికి 3,39,20,705 కోట్ల మంది ఓటర్లు , జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఓట్లు తనిఖీ చేయనున్న బిఎల్ఓలు, జూన్ 24 పోలింగ్ కేంద్రాల రేషన్నలైజేషన్, జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్, అభ్యంతరాల స్వీకరణ, జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు క్లెయిమ్ అభ్యంతరాల పరిష్కారం

అక్టోబర్ 1న ఓటర్ల తుది జాబితా విడుదల

ఈసీ అధికారిని కలవనున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్: తెలంగాణ పీసీసీ ఛీఫ్, ఎమ్మెల్యేలు , ఎంపీలు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల అధికారిని కలవనున్నారు. త్వరలో తెలంగాణలో ఎస్ ఐఆర్ పక్రియ చేపట్టనున్న నేపథ్యంలో తమకు ఉన్న అనుమానాలను తీర్చాలని ఎన్నికల అధికారిని కాంగ్రెస్ నేతలు కోరనున్నారు.

# వారానికి ఒక రోజు 'నో వెహికల్ డే' సైకిళ్ల వాడకాన్ని ప్రోత్సహించాలి

రాబోయే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాజం సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ఇంధన దిగుమతులు, విదేశీ మారక ద్రవ్యంపై తీవ్ర ఒత్తిడి పడుతోందని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పొదుపు చర్యలు పాటించడం ద్వారా దేశానికి మేలు చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చినట్లు తెలిపారు.

ప్రజాప్రతినిధుల నుంచే మార్పు మొదలవ్వాలి..

ఈ పొదుపు చర్యలు తొలుత ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పార్థసారథి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేసుకోవాలన్నారు. వీలైతే ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని, సమీప ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కార్లకు బదులుగా నడక లేదా సైకిల్‌ను ఆశ్రయించాలని సీఎం కోరారు. వారానికి ఒక రోజు (శుక్రవారం) 'నో వెహికల్ డే' పాటించాలని, ఆ రోజు వాహనాలు వినియోగించకుండా వర్చువల్ విధానంలో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. అధికారులు కూడా వాహనాలను షేర్ చేసుకోవడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఇంధన వినియోగంపై వారానికోసారి సమీక్షించాలని, కొత్తగా కొనుగోలు చేసే వాహనాలు ఎలక్ట్రిక్ (ఈవీ) వాహనాలే అయి ఉండాలని క్యాబినెట్ నిర్ణయించింది.

### ప్రజలకు, రైతులకు కీలక విజ్ఞప్తులు

ప్రజలు కూడా ఈ సంక్షోభ సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి కోరారు. విహారయాత్రల కోసం విదేశాలకు వెళ్లే బదులు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. బంగారం కొనుగోళ్లపై మోజు తగ్గించుకోవాలని, దీనివల్ల ఏటా వేల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని అన్నారు. "స్టెప్ ఫర్ ది నేషన్" పేరుతో నడక, సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇంధన, వ్యవసాయ రంగాల్లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు 'పీఎం సూర్యఘర్', 'కుసుమ్' వంటి సౌర విద్యుత్ పథకాలను మరింత వేగవంతం చేయాలని ఇంధన శాఖను ఆదేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం లక్షల మందికి మాత్రమే చేరిన ఈ పథకాలను విస్తృతం చేసేందుకు అవసరమైన పరికరాల తయారీదారులతో, సప్లై చైన్‌తో చర్చలు జరపాలని సూచించారన్నారు. అలాగే, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) వంటి ప్రత్యామ్నాయ ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారన్నారు. వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, ముఖ్యంగా యూరియా వినియోగంలో రైతుల మధ్య చాలా వ్యత్యాసం ఉందని పార్థసారథి ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఎకరానికి రెండు బస్తాలు వాడుతుంటే, మరికొందరు మూడు, నాలుగు బస్తాలు వాడుతున్నారని, ఇది శాస్త్రీయంగా సరైంది కాదన్నారు. అధిక దిగుబడి కోసం కెమికల్స్ వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని, దీన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా వచ్చిన 'నానో యూరియా' వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియాను పొలం అంతటా సమానంగా చల్లడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని, రైతులు ఈ దిశగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

### ముందు జాగ్రత్తే కానీ, భయం వద్దు

ఈ చర్యలన్నీ ప్రజలను భయపెట్టడానికి కాదని, కేవలం సంభావ్య సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి సమాజాన్ని సన్నద్ధం చేయడానికేనని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. "రాబోయే ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి తప్ప, ఆదాయం తగ్గిపోతుందని ఆలోచించకూడదు. దేశ ప్రయోజనాలే ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు. ఇంధన పొదుపు వల్ల రాష్ట్రానికి వచ్చే పన్ను ఆదాయం తగ్గవచ్చునే ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం ఇతర మార్గాల్లో ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తోందని, త్వరలోనే రాష్ట్రానికి రూ. 1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఈ పొదుపు చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐఅండ్‌పీఆర్ శాఖ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.

## తాడేపల్లిగూడెం పట్టణంలోని
## జీవీ మాల్ రోడ్డు విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న ఆక్రమణలు




మే 14 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: తొలగింపును మున్సిపల్ అధికారులు వేగవంతం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది ఈరోజు జీవీ మాల్ రోడ్డులో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. రోడ్డు మార్జిన్‌ను ఆక్రమించి నిర్మించిన గృహాలు, షాపులు, ఇతర నిర్మాణాలను గుర్తించి కొలతలు వేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు మాట్లాడుతూ జీవీ మాల్ రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరించేందుకు ఆక్రమణలు తొలగించడం అనివార్యమని తెలిపారు. రోడ్డు విస్తరణ వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు, వాహనదారులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆక్రమణల్లో ఉన్న గృహ యజమానులకు, వ్యాపారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన క్లియరెన్స్ ప్రక్రియ చేపడుతున్నామని వివరించారు. స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకునేందుకు గడువు ఇస్తున్నామని, లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం తొలగింపు చర్యలు చేపడతామని హెచ్చరించారు.రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు, గృహ యజమానులు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

## దుగ్గొండి తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**వారసత్వ భూమి వ్యవహారంలో రూ.10 వేల లంచం తీసుకుంటూ ఆర్ఐ పట్టివేత**



దుగ్గొండి, నేటి శుభోదయ ::: తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.వారసత్వ భూమికి సంబంధిత ఫైల్ పరిష్కారం కోసం రూ.10 వేల లంచం తీసుకుంటున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆర్ఐ ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.మండలంలోని మధిర గ్రామానికి చెందిన లొల్లాటి రాజు తన తండ్రి నర్సయ్య మరణంతో తన తండ్రి పేరు మీద ఉన్న 27 గుంటల వ్యవసాయ భూమి పట్టా చేసుకునేందుకు వారసత్వ భూమి నమోదు ప్రక్రియ కోసం దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఫైల్‌ను ముందుకు జరిపేందుకు ఆర్ఐ రూ.10 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం.బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు పక్కా ప్రణాళికతో డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నారు.తహసీల్దార్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు ఆర్‌ఐను అదుపులోకి తీసుకుని, నగదును స్వాధీనం చేసుకున్నారు.అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి, సంబంధిత పత్రాలను సీజ్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనతో తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కసారిగా కలకలం రేగింది.ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మానవత్వం చాటిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**- గుండెపోటుతో రోడ్డుపై పడిపోయిన వ్యక్తిని సొంత వాహనంలో ఆసుపత్రికి తరలింపు.రోడ్డుపై పడిపోయి కనిపించిన ద్విచక్ర వాహనదారుడు, పక్కనే ఉన్న మరొక వ్యక్తి- బాధితుడిని తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఫిట్స్, గుండెపోటు ఒకేసారి రావడంతో దక్కని ప్రాణం**



ఏలూరు, నేటి శుభోదయ ::: ప్రజా ప్రతినిధి అంటే ఒక హోదా మాత్రమే కాదు, బాధ్యతతో కూడిన ప్రజా సేవ అని నిరూపించారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో దెందులూరు మండలం, గంగన్నగూడెంలో ఒక వివాహ కార్యక్రమానికి వెళ్ళి ఏలూరు వస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సోమవరప్పాడు గ్రామం వద్ద రోడ్డుపై పడిపోయి కనిపించిన ద్విచక్ర వాహనదారుని చూసి వాహనాన్ని ఆపారు. అతని వద్దకు వెళ్లి, అప్పటికే అక్కడ గుమిగూడిన వారిని అడిగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ముందుగా రోడ్డు ప్రమాదం గా భావించినా, అక్కడ రక్తపు మరకలేవీ కనిపించలేదు. కానీ అంబులెన్స్ వచ్చేవరకూ ఆగితే ఆ వ్యక్తి ప్రాణానికే ప్రమాదం అని భావించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఫిట్స్ తో గిలగిలా కొట్టుకుంటున్న ఆ వ్యక్తిని తన వాహనంలో ఎక్కించి, తన సిబ్బందిని తోడుగా ఇచ్చి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆసుపత్రికి ఫోన్ చేసి సమాచారం అందించి, వేగంగా మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఎంపీ నుంచి వచ్చిన ఫోన్ కాల్ తో అలెర్ట్ అయిన వైద్య సిబ్బంది, ఎంపీ వాహనం



ఆసుపత్రికి చేరగానే బాధితుడిని లోపలికి తీసుకుని వెళ్ళి పరీక్షలు చేయగా, అప్పటికే ఆ వ్యక్తి మరణించినట్లు తేలింది. ఫిట్స్ తోపాటు గుండెపోటు రావడంతో మార్గ మధ్యలోనే చనిపోయినట్లు డాక్టర్లు ప్రకటించారు. చనిపోయిన వ్యక్తితో పాటు ఉన్న రెండవ వ్యక్తి నుంచి సేకరించిన సమాచారం ప్రకారం చనిపోయిన వ్యక్తి పేరు గంటా సుబ్బారావు, ఏలూరు శివారు, పతేబాద గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిసింది. వయసు సుమారు 60 సం. ఉంటుందని చెబుతున్నారు. ఏదేమైనా పక్కనే ఒక మనిషి చనిపోతున్నా పట్టించుకొనే నేటి రోజుల్లో, రాత్రి సమయంలో రోడ్డుపై పడి ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించిన ఏలూరు ఎంపీ చొరవకు, మానవతా దృష్టికి ప్రశంసలు అందుతున్నాయి.

## చిలకలూరిపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు**




చిలకలూరిపేట, నేటి శుభోదయ ::: పట్టణంలోని 12, 14, 15 వార్డులలో సుమారు 55 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గత ఏడెనిమిది ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు సరైన రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.పట్టణ అభివృద్ధి కోసం మంత్రి నారాయణ సుమారు 5 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని, వీటితో పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. కేవలం రోడ్లే కాకుండా, చిలకలూరిపేటలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన స్మశాన వాటికలు (కబరస్థాన్లు) శిథిలావస్థకు చేరాయని, వాటిని ఆధునికీకరించి, అన్ని కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మరణించిన వారికి గౌరవప్రదమైన వీడ్కోలు పలికేలా అక్కడ వాతావరణం ఉండాలని, రాబోయే మూడు నాలుగు నెలల్లో ఈ పనులన్నీ పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ , యువ నాయకుడు లోకేశ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోందని కొనియాడారు. భవిష్యత్తులో 25 లక్షల కోట్ల పెట్టుబడులు , తద్వారా 25 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి సాంకేతిక మార్పుల వల్ల ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళన వద్దని, అందరికీ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పుల్లారావు స్పష్టం చేశారు.

# రాయలసీమ ఇకపై రక్షణ సీమ

**సీమకు భారీగా డిఫెన్స్ ప్రాజెక్టులు**

**- రూ.15,803 వేల కోట్లతో ఏడిఏ ప్రాజెక్టుకు పుట్టపర్తిలో శంకుస్థాపన. డిఫెన్స్, డ్రోన్ రంగాల్లో మరో 12 ప్రాజెక్టులకూ భూమి పూజ. శుక్రవారం రక్షణ మంత్రితో భూమి పూజ చేయనున్న సీఎం చంద్రబాబు**

అమరావతి, నేటి శుభోదయ ::: రాయల సీమ రతనాల సీమ, ఇది చరిత్ర. ఉద్యాన సీమ. ఇది వర్తమానం. రక్షణ సీమ. ఇది భవిష్యత్. ఇరిగేషన్, హార్టీకల్చర్, స్పేస్, డ్రోన్, సోలార్, విండ్ ఎనర్జీ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న రాయలసీమ డెవలప్మెంట్ జర్నీలో మరో కీలక రంగం జత కానుంది. ఇకపై రాయలసీమ దేశ రక్షణ రంగంలోనూ తన ముద్రను వేయబోతోంది. ప్రత్యేకతను చాటుకోనుంది. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లాలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసిఏ) డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ-డీఆర్డీఏ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నారు. పుట్టపర్తిలో జరగనున్న ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. ఏడిఏ ప్రాజెక్టు సుమారు రూ.15,803 కోట్ల భారీ వ్యయంతో, 650 ఎకరాల్లో ఈ రూపుదిద్దుకోనుంది. ఇది భారతదేశపు మొట్టమొదటి 5 వ జనరేషన్ స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్ట్. ఇందులో స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్ సూపర్ క్రూయిజ్ సామర్థ్యం, అత్యాధునిక ఏవియానిక్స్ వంటి హంగులతో యుద్ధ విమానాలను అభివృద్ధి చేయనున్నారు. యుద్ధ విమానాలను పుట్టపర్తిలోనే అభివృద్ధి చేయడంతోపాటు టెస్టింగ్ కూడా చేపట్టేలా ప్రాజెక్టును రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. అలాగే, ఈ ప్రధాన ప్రాజెక్టుకు అనుబంధంగా వచ్చే ఇతర యూనిట్ల ద్వారా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 400 ఎకరాలు కేటాయించింది. వీటితో పాటు కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న 'డ్రోన్ సిటీ' ద్వారా భారతదేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఆ మేరకు పెట్టుబడులు భారీ ఎత్తున రానున్నాయి. మొత్తంగా రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలో డిఫెన్స్, డ్రోన్ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుడులు వచ్చేందుకు ప్రభుత్వం గ్రౌండ్ ప్రిపేర్ చేస్తోంది. దీంట్లో భాగంగా డ్రోన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఏడిఏ ప్రాజెక్టుతో పాటే డిఫెన్స్ రంగానికి చెందిన 4 ప్రాజెక్టులు, 8 డ్రోన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనుంది. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా రూ. 4145 కోట్ల పెట్టుబడులు, 6071 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. వీటిల్లో మడకశిరలో రెండు ప్రాజెక్టులు, దొనకొండ, నెల్లూరుల్లో ఒక్కో ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. మిగిలిన 8 డ్రోన్ ప్రాజెక్టులు కర్నూలు జిల్లా డ్రోన్ సిటీలో నిర్మాణాలు చేపట్టనున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా సుమారు రూ. 5 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు వివిధ సంస్థల నుంచి ప్రభుత్వం ఎంఓయూలు కుదుర్చుకోనుంది.

### మరో 12 ప్రాజెక్టులకు శంకుస్థాపన

కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ -- రూ. 1430 కోట్ల పెట్టుబడి -- 565 మందికి ఉపాధి.భారత్ డైనమిక్స్ లిమిటెడ్ -- రూ. 489 కోట్ల పెట్టుబడి -- 500 మందికి ఉపాధి.హెచ్ సిఎల్ -- రూ. 1040 కోట్ల పెట్టుబడి -- 870 మందికి ఉపాధి.ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ -- రూ. 500 కోట్ల పెట్టుబడి -- 2050 మందికి ఉపాధి.అల్గోబాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- రూ. 34 కోట్ల పెట్టుబడి -- 52 మందికి ఉపాధి.డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- రూ. 255 కోట్ల పెట్టుబడి -- 850 మందికి ఉపాధి.డ్రోన్ ల్యాబ్ టెక్నాలజీస్ -- రూ. 5 కోట్ల పెట్టుబడి -- 14 మందికి ఉపాధి.హెచ్ సి రోబోటిక్స్ -- రూ. 100 కోట్ల పెట్టుబడి -- 500 మందికి ఉపాధి.సెన్స్ ఇమేజ్ టెక్నాలజీస్ -- రూ. 68 కోట్ల పెట్టుబడి -- 45 మందికి ఉపాధి.ఎయిర్ పేస్ ఇండస్ట్రీస్ -- రూ. 100 కోట్ల పెట్టుబడి -- 150 మందికి ఉపాధి.జేడీకే ఫ్లై డ్రోన్ వరల్డ్ -- రూ. 114 కోట్ల పెట్టుబడి -- 350 మందికి ఉపాధి.లాట్రిక్ ఎయిరో స్పేస్ -- రూ. 10 కోట్ల పెట్టుబడి -- 125 మందికి ఉపాధి.

### ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

ముఖ్యమంత్రి పర్యటన ఉదయం 08:15 గంటలకు క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 09:45 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 10:15 గంటలకు పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్ వెనుక ఏర్పాటు చేసిన ఉన్న శంకుస్థాపన కార్యక్రమ వేదికకు చేరుకుంటారు. ఉదయం 10:15 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏడిఏ) ఆధ్వర్యంలోని ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ - ఫ్లైట్ టెస్ట్ సెంటర్ శంకుస్థాపనతో పాటు, ఇతర రక్షణ, డ్రోన్ రంగ పరిశ్రమల భూమి పూజ కార్యక్రమాల్లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 02:20 గంటలకు తిరిగి అమరావతిలోని తన నివాసానికి చేరుకుంటారు.

## "సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**:తాడేపల్లిగూడెం జనసేన పార్టీ నాయకులు ఫిర్యాదు"**



తాడేపల్లిగూడెం మే 14 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ):::తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు తాడేపల్లిగూడెం టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన నాయకులు 35వ వార్డు నివాసి నీలపాల దినేష్ మరియు జనసేన నాయకులతో కలిసి తాడేపల్లిగూడెం రూరల్ సీఐ రవి కుమార్ కి ఫేస్ బుక్ లో డిజిటల్ క్రియేటర్ నవీన్ కుమార్ గౌడ్ అనే ఐడి ఉన్నటువంటి వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో నవీన్ కుమార్ గౌడ్ అనే వ్యక్తి తరచూ జనసేన పార్టీ అధ్యక్షుల వారి పైన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు మరియు వ్యక్తిగతంగా విమర్శిస్తూ దుర్భాషలు చేస్తున్నాడనీ తెలియజేశారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో జనసేన బాహుబలి అంటే బొలిశెట్టి శ్రీనివాస్ అని, పేరుకు తగ్గట్టు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి లో ముందుండే వ్యక్తి అని జననాయకులు తెలియజేశారు.సోషల్ మీడియాలో హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవని, రాజకీయ విభేదాలు ఉండడం ప్రజాస్వామ్యంలో సహజం కానీ, ఒక వ్యక్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రజలకి మంచి చేయడం ఓర్వలేక సంస్కారహీనమైన రీతిలో ప్రవర్తించడం అక్షరాల నేరమని జనసేన నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి సురేష్,నీలపాల దినేష్ యాదవ్,పుల్లా బాబి,కేశవబట్ల విజయ్, అత్తిలి బాబి,బైనపాలెపు ముకేష్,మద్దాల నరసింహ,కొనకళ్ల హరినాథ్,కామిశెట్టి శ్రీనివాస్,అంగిన హరికృష్ణ,వాకా నాని, దంగేటి సత్యనారాయణ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాడికిలో ఆర్యవైశ్య సంఘాల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



యాడికి మే 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య, మహిళా మరియు యువజన సంఘాల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ప్రతి మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ కమిటీల ఎన్నికలో భాగంగా, తాజాగా ఎంపికైన ప్రతినిధులు గ్రామ పెద్దలు, ప్రముఖుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఘనంగా సన్మాన కార్యక్రమంఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బంగారు బాల (బలరామయ్య), కార్యదర్శిగా గంగవరం పవర్ కుమార్ (ఆదిత్య పవన్), కోశాధికారిగా భూపాలం సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే యువజన సంఘం అధ్యక్షుడిగా జి.ఎస్.టి. రవి కేదార్, మహిళా సంఘం అధ్యక్షురాలుగా లావణ్య, గౌరవ అధ్యక్షురాలుగా దేవిశెట్టి అనురాధ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.హాజరైన ప్రముఖులు ఈ కార్యక్రమానికి తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ భూమా నాగ రాగిణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు అనంతపురం, తాడిపత్రి, పెద్దవడుగూరు ప్రాంతాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గాదంశెట్టి, గంగవరం, రవ్వ, భూపాలం, తోమ్మంద్రు కుటుంబీకులతో పాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.దాదాపు 500 మందికి పైగా హాజరైన ఈ వేడుకలో పుర ప్రజలందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్యుల ఐక్యతను చాటేలా జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక, సామాజిక వాతావరణంలో వైభవంగా ముగిసింది...



## వెలగపూడి సచివాలయంలో


**ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన ఎ.పి. ఎన్. జి. ఓ. స్ నాయకులు**



అమరావతి, మే 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఎ. పి. ఎన్. జి. వో. స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ . విద్యా సాగర్ ఆధ్వర్యంలో, వెలగపూడి సచివాలయంలో పయ్యావుల కేశవ్ ని కలిసి ఉద్యోగుల వివిధ సమస్యలను నాయకులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఉద్యోగుల వేతన సవరణ,, ప్రభుత్వ రంగ సంస్థలు సొసైటీ తదితర ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు పెంపు, కేంద్ర ప్రభుత్వం మెమో-57 ప్రకారం 11 వేల మంది ఉద్యోగులకు సీపీఎస్ నుంచి ఒపీఎస్ అమలు, పెన్షనర్లు మరియు సీపీఎస్ ఉద్యోగులకు డి. ఎ., డి ఆర్ ఏరియర్ల చెల్లింపులో ఉన్న ఇబ్బందులు, ఉద్యోగులకు సరెండర్ లీవ్‌ల చెల్లింపు వంటి పలు కీలక అంశాలపై మంత్రి గారితో చర్చించారు.ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, విడతల వారీగా చెల్లింపులు కొనసాగిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే గత నెలలో ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సూచనల మేరకు రు.7,300 కోట్ల విడుదల జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగుల విషయంలో సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి రాజనీష్ కుమార్ , మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి , గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాస రావు , అలాగే వివిధ సంఘాల నాయకులు మధుసూదన్, సాంబశివరావు, భాస్కరరావు, శ్రీనాథ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - పుట్టపర్తిలో సుస్మిత క్లినిక్ ను ప్రారంభించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పుట్టపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుస్మిత క్లినిక్‌ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు పద్మావతి ,శ్రీనివాసులు కుమార్తె డాక్టర్ సుస్మిత క్లినిక్ తో పాటు మందులు దుకాణాన్ని ల్యాబ్ ను ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే, మాజీమంత్రికి పుట్టపర్తి మునిసిపాలిటీకి చెందిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం క్లినిక్‌లో అందుబాటులో ఉంచిన వైద్య సేవలను



పరిశీలించిన వారు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,ఎల్ఐసి నరసింహులు,పద్మావతి,శ్రీనివాసులు , యశోద, రాయుడు, నాయుడు ,పిసి గంగన్న ,శ్రీరాములు ,ప్రేమానాథ్ రెడ్డి ,స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టపర్తి విమానాశయంలో నారా లోకేష్ బాబుకు ఘనంగా స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి



పుట్టపర్తి, నేటి శుభోదయ :: ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు పాల్గొనడానికి పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారికి స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు.నారా లోకేష్ బాబు సత్యసాయి ,అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్, బీసీ చేనేత శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీలు పార్థసారథి , అంబికా లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్ దగ్గుపాటి వెంకటప్రసాద్ అమ్మినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి , జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు శేఖర్, బిజెపి విష్ణువర్ధన్ రెడ్డి,బిజెపి నాయకులు,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.



## గుడివాడ రైల్వే స్టేషన్‌లో భద్రతా అవగాహన




గుడివాడ, మే 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో గుడివాడ రైల్వే స్టేషన్‌లో గురువారం విస్తృత స్థాయి "భద్రతా అవగాహన మరియు అత్యవసర ప్రతిస్పందన ప్రదర్శన కార్యక్రమం" నిర్వహించారు. భారతీయ రైల్వే సివిల్ డిఫెన్స్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రయాణికులు, రైల్వే సిబ్బందిలో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక భద్రత, ప్రథమ చికిత్స, సీపీఆర్,బీఎల్ఎస్, వడదెబ్బ నిర్వహణ, జనసమ్మర్ధ నియంత్రణ, రక్షణ చర్యలు, విపత్తు నిర్వహణపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ (ఏఆర్టీ), మెడికల్ రిలీఫ్ వ్యాన్ (ఎంఆర్వీ) వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం డీఆర్ఎం మోహిత్ సోనాకియా ఆధ్వర్యంలో, ఏడీఆర్ఎం పి.ఈ.ఎడ్విన్



పర్యవేక్షణలో నిర్వహించగా, సివిల్ డిఫెన్స్ అధికారులు, గుడివాడ స్టేషన్ మేనేజర్ డి.రమేష్, ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది మరియు రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో "గోల్డెన్ అవర్"లో ప్రాణరక్షణ చర్యలు చేపట్టే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# పరిశ్రమల హబ్‌గా ఆంధ్రప్రదేశ్

**– పుట్టపర్తికి భారీ పరిశ్రమల వరం.రక్షణ యుద్ధ విమానాల తయారీ యూనిట్, రిలయన్స్ సోలార్ ప్రాజెక్ట్‌తో వేలాది ఉద్యోగాలు**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేస్తున్న సందర్భంగా గురువారం ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పూల నాగరాజు లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆమడగూరు మండలంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో రక్షణ రంగానికి చెందిన యుద్ధ విమానాల తయారీ యూనిట్ ఏర్పాటు కానుండటం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సత్యసాయి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటు వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఆమడగూరు మండలంలోనే రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సంస్థ భారీ సోలార్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడం ప్రాంత అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు 20 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ, సత్యసాయి--అనంత జిల్లాల టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, పూల నాగరాజు లు అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ యువనేత రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ పర్యటనను సత్యసాయి జిల్లా లో అత్యంత విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రక్షణ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వపడుతున్నామని అందుకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్




, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ,యువనేత ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు రాకతో పుట్టపర్తి నియోజకవర్గం రూపురేఖలే మారిపోతాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దీనివల్ల వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పుట్టపర్తి ప్రాంతం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరితోపాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ,కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు , టిడిపి యువ నాయకులు గంగాధర్ నాయుడు , రామారావు లక్ష్మణ రావు,టిడిపి సీనియర్ నాయకులు రాయల్ మురళి , జె ఎల్ మురళి, సురేష్, గౌస్మొద్దీన్,తాజ్ , అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, హరి ప్రసాద్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్జేసీ ఫలితాల్లో 'విజన్' విద్యార్థుల ప్రభంజనం: 26 సీట్లు కైవసం




యాడికి మే 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ఆంధ్రప్రదేశ్ వసతి గృహ పాఠశాలల సంస్థ (ఏపీఆర్జేసీ) - 2026 ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో యాడికి మండలంలోని విజన్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. అత్యంత పోటీతో కూడిన ఈ పరీక్షలో విజన్ విద్యాసంస్థకు చెందిన 26 మంది విద్యార్థులు ఉచిత ఉన్నత ఇంటర్మీడియట్ విద్యకు ఎంపికయ్యారు. మొదటి దశ కౌన్సెలింగ్‌కు ఎంపికైన వారిలో వి. భరత్ నందన్ (120 మార్కులు), వి. జమీల్ ఖదీర్ (120), ఏ. స్వరూప్ తేజ (109), టి. చిత్ర వర్షిణి (107), వి. రామ్ చరణ్ (106), సీ. తనుజ (106), సి. లోహిత్ (105), బలభద్ర నేహా (103) అత్యుత్తమ ప్రతిభను చాటారు. వీరితో పాటు మాయకుంట్ల ప్రియాంక (96), కే. భవిత (93), టీ. తరణి (93), బి. శరన్ సాయి (91), కే. జ్యోతి (87), టీ. కౌశిక్ (87), టీ. మణికంఠ (85), వై. హరివల్లి (85), ఎం. జస్మిత (81), కే. హారిక (79), జి. సంతోష్ కుమార్ (79), డి. ఇస్మాయిల్ (77), వై. చరణ్ (75), డి. మహమ్మద్ సోహైయల్ (75), ఎస్. మహమ్మద్ అఫీజ్ (71), ఏ. షాహిద్ హుస్సేన్ (70), పి. నిర్మల్ విష్ణు (70), ఎం. మహమ్మద్ ఫైజాన్ (61), డి. శామీర్ భాష (54) ప్రతిష్టాత్మక ఏపీఆర్జేసీ సీట్లను సాధించారు. విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణమని విజన్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విజేతలను, వారి తల్లిదండ్రులను సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

# 18న పులిచెర్ల మండల సర్వసభ్య సమావేశం

పులిచెర్ల, మే 14,(నేటి శుభోదయ) : : పులిచెర్ల మండల సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజశేఖర్ బాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరగనున్న ఈ సమావేశానికి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సురేంద్రనాథ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. మండలంలోని వివిధ శాఖల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

## "ఏసీబీకి చిక్కిన తాడేపల్లిగూడెం టౌన్ ఎస్సై నాగరాజు"




తాడేపల్లిగూడెం మే 14 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ)::: తాడేపల్లిగూడెం పట్టణ ఎస్సై నాగరాజుపై ఏసీబీ అధికారులకు చిక్కారు.కానిస్టేబుల్ బాలకృష్ణ ద్వారా ఎస్సై నాగరాజు రూ.70 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. వివరాల్లోకి వెళితేప్రేమించి పెళ్లి చేసుకోవాలని వెళ్లిన మేజర్ ప్రేమికుల కేసులో ఎస్సై లంచం డిమాండ్ చేశారని బాధితులు ఆరోపించారు. దీనితో బాధితులు ఏసీబీ అధికారుల ను సంప్రదించారు. బాధితుల కుటుంబం తరపు నుండి ఎస్సై నాగరాజు రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు బాధితులు తెలిపారు.బాధితుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఏసీబీ ఇచ్చిన ట్రాప్ మనీతో టౌన్ పోలీస్ స్టేషన్‌లో వలపన్ని ఆపరేషన్ చేపట్టిన ఏసీబీ అధికారులు."డబ్బులు నాకు కాదు... కానిస్టేబుల్ బాలకృష్ణకు కు ఇవ్వండి" అంటూ ఎస్సై నాగరాజు చెప్పారని బాధ్యతలు తెలిపారు.రూ.70 వేల నగదు అందుకుంటుండగా కానిస్టేబుల్‌తో పాటు ఎస్సై నాగరాజును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.ప్రస్తుతం తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ ఏసీబీ అధికారుల ఆధీనంలో విచారణ జరుపుకున్నారు. ఈ వ్యవహారంలో మరికొందరు పోలీసుల పాత్ర ఉన్నట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.తప్పుడు కేసులు బనాయించి లక్షల్లో వసూళ్లు చేస్తున్నడంటూ నాగరాజుపై పలు ఫిర్యాదులు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఎస్సై నాగరాజు ప్రత్యేకంగాఓ కానిస్టేబుల్ తో ప్రత్యేక సెటప్ పెట్టుకుని సెటిల్మెంట్లు చేస్తున్నాడన్న పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నాగరాజు అక్రమ ఆస్తులపై కూడా ఏసీబీ దృష్టి పెట్టినట్లు సమాచారం. ఎస్సై నాగరాజుకోట్లలో ఆస్తులు కూడబెట్టాడు" అంటూ స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతుంది.అవినీతి కేసులతో తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ హాట్‌టాపిక్ గా వారిందని కొలువురు ఆరోపిస్తున్నారు.రెండు నెలల క్రితం తణుకు పోలీస్ స్టేషన్ రైటర్ కూడా ఏసీబీకి చిక్కిన ఘటన జరిగింది.ఇటీవల తాడేపల్లిగూడెం మున్సిపల్ సర్వేయర్ రౌతు రామకృష్ణ ఏసీబీ అధికారులు అరెస్ట్ కూడా ప్రజలు మరువకముందే మళ్లీ తాడేపల్లిగూడెం ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరమని పలువురు తెలుపుతున్నారు.తాడేపల్లిగూడెంలో అవినీతి అధికారులు పెరిగిపోయారు" అంటూ ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఎస్సై నాగరాజు ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కోటికేశవరం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన బీజేపీ నేతలు

**కార్మికులకు మంచినీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించాలి- పెనకటి రాంబాబు**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకం పనులను బీజేపీ నేతలు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కోరుకొండ మండల బిజెపి అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్, రాజానగరం నియోజకవర్గ కిసాన్ మోర్చా కన్వీనర్ పెనకటి రాంబాబు ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా,రైతులకు ఉపయోగకరంగా, శ్రమ జీవులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా.. నిర్వహిస్తున్న పథకం ( పి.బి.జి.ఆర్.వై.) పూజ్యా బాపు గ్రామీణ్ రోజ్ యోజన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామంలో నిర్వహిస్తున్న పనులు తీరును, ఉపాధి కార్మికుల ఇబ్బందులను అక్కడికి వెళ్లి తెలుసుకున్నారు. వారికి త్రాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఫీల్డ్ ఆఫీసర్ కి కిషన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ పెనకటి రాంబాబు సూచించారు. నియోజకవర్గంలో ఉపాధి పనులు సాగుతున్న ప్రాంతాల్లో పర్యటించి కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తమ పార్టీ ముఖ్య నేతలు సూచనలు మేరకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బీశెట్టి సత్యనారాయణ, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'చెప్పడమే కాదు.. ఆచరించి చూపించే వాడే నిజమైన నాయకుడు!'

**– బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె);భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇంధన వినియోగం తగ్గించాలని పిలుపునిస్తూ.. తానే ముందుగా ఆ మార్గాన్ని ఆచరించి చూపిస్తున్నారని రాజానగరం నియోజకవర్గం బీజేపీ మాజీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి పేర్కొన్నారు. దేశంలో ఇంధన పొదుపు అవసరాన్ని గుర్తుచేస్తూ, తన కాన్వాయ్ను భారీగా తగ్గించి కేవలం రెండు వాహనాలతోనే ప్రయాణించడం ద్వారా నాయకత్వం అంటే మాటలు కాదు బాధ్యత' అని నిరూపించారు. ప్రజల కోసం ఆలోచించే నాయకుడు దేశ భవిష్యత్తు కోసం నిర్ణయాలు తీసుకునే దూరదృష్టి గల నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి కొనియాడారు. ఇదే తరహాలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మినిస్టర్లు, అధికారులు, నాయకులు కాన్వాయ్ తగ్గించుకుని ప్రధాని మోడీ పిలుపును గౌరవించాలని వీరన్న చౌదరి విజ్ఞప్తి చేశారు.



## రాజానగరం నియోజకవర్గ రహదారుల అభివృద్ధిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక దృష్టి..!

**– చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని 14 మీటర్ల మేర వెంటనే విస్తరించాలి. – రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్.అండ్.బి) ఈఎన్‌సీ అధికారులతో కీలక భేటీ..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారుల విస్తరణ, పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కీలక అడుగు వేశారు. బుధవారం విజయవాడలో రోడ్లు మరియు భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కలిశారు. నియోజకవర్గంలోని పలు రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు. ముఖ్యంగా రాబోయే 2027 గోదావరి పుష్కరాల నాటికి రహదారులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో ముఖ్యంగా రాబోయే గోదావరి పుష్కరాల భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సిద్ధం చేసిన 35 రహదారి పనుల ప్రతిపాదనలకు (అంచనా వ్యయం రూ. 277.75 కోట్లు) తక్షణమే పరిపాలనా మరియు ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులు రూ. 81.98 కోట్లతో చేపట్టిన కాపవరం--ముగ్గళ్ళ, చిన్నకొండేపూడి--చేకూరుపల్లి, రాజానగరం--గాదరాడ రోడ్డు పనుల మందకొడి పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ. 8.90 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేసి, పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని కోరారు. చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని 14 మీటర్ల మేర విస్తరించి, రూ. 3.60 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, రథోత్సవం సమయంలో భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈ విస్తరణ అత్యవసరమని వివరించారు. కేవలం 3.75 మీటర్ల వెడల్పుతో అధ్వానంగా ఉన్న శ్రీరాంపురం నుండి రాజమహేంద్రవరం పోలీస్ క్వార్టర్స్ వరకు గల 5.20 కిలోమీటర్ల రహదారి విస్తరణకు రూ. 6.50 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీనివల్ల రైతులు, స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రతిపాదనలపై ఈఎన్‌సీ అధికారులు సానుకూలంగా స్పందించారు. పెండింగ్ పనుల నిధుల విడుదల మరియు కొత్త ప్రతిపాదనల అనుమతులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే క్రమంలో రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే 'బత్తుల'తో రాజానగరం జనసేన సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ పాల్గొన్నారు...

## ఈ నెల 17వ తేదీ వరకు మాత్రమే ఆ నాలుగురు ఇంచార్జిలుగా కొనసాగుతారు'


**– విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);గోకవరం మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులనుస్త్ర జగ్గంపేట నియోజకవర్గంలోని పలు మండలాలకు ఇంచార్జిలుగా నియమిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వారు నాలుగురు కూడా ఈ నెల 17 తేదీ వరకు మాత్రమే ఇంచార్జిలుగా ఉంటారని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకవరం మండలానికి చెందిన బీజేపీ నాయకులు మట్టా మంగరాజు, జగ్గంపేట ఇంచార్జిగా, సత్తి వెంకటరెడ్డి గండేపల్లి ఇంచార్జిగా, కొన వెంకట సురేష్ కిర్లంపూడి ఇంచార్జిగా, శ్రీ కామినేని జయశ్రీ గోకవరం ఇంచార్జిగా నియమించినట్లు వచ్చిన సమాచారంతో జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తనకు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. దీనిపై పార్టీ అధిష్టానం పెద్దలతో మాట్లాడగా వారు తనకు ఇచ్చిన సమాచారం మేరకు వారు ఆయా మండలాల ఇంచార్జిలుగా ఈ నెల 17 వరకు మాత్రమే కొనసాగుతారని తెలుపారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు.

## రాష్ట్రంలో నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి..'

**– బూరుగుపూడి గ్రామంలో రూ. 1,02,619 – ల చెక్కు బాధిత కుటుంబానికి అందజేసిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాష్ట్రంలో ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని, అనారోగ్యంతో ఇబ్బంది పడే ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి


భారతీయ स्टेट बैंक State Bank Of India
PAY TOLETI JAYA*****
RUPEES ONE LAKH TWO THOUSAND SIX HUNDRED NINETEEN ONLY
₹ *****1,02,619.00****
38588079208
For CM's Relief Fund Andhra Pradesh
MULTI-CITY CHEQUE
శ్రీ / శ్రీమతి Toleti Jaya గారికి
Applicant Address : Toleti Jaya, Burugupudi(R), Korukonda, East Godavari, 9550595739
భవదీయ
(నారా చంద్రబాబు నాయుడు)
ఇ-మెయిల్ : ap-cmrelieffund@ap.gov.in
" ఆర్తుల నిరంతర వైద్య సేవ కోసం ఆర్థిక సహాయం "

పేర్కొన్నారు.కోరుకొండ మండలం, బూరుగుపూడి గ్రామానికి చెందిన తోలేటి జయ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 1,02,619/- ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి సోమవారం బాధిత కుటుంబానికి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం అందేలా చూస్తున్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రజా సేవలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జనసేన నాయకులు డా. అడపా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు కంటే నాగ కేశవరావు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, గ్రామస్తులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## "చిన్నారులకు ఆరా ఫౌండేషన్ ప్రత్యేక తరగతులు"



తాడేపల్లిగూడెం మే 14 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ):::తాడేపల్లిగూడెం సత్యవతి నగర్ లోని శ్రీ విశ్వవిజ్ఞాన వైద్య ఆధ్యాత్మిక పీఠం ఆశ్రమంలో జరుగుతున్న ఆరా ఫౌండేషన్ వేసవి తరగతులకు చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. 10 వ తేదీ నుండి ప్రారంభమైన ఈ ప్రత్యేక తరగతులు ఈనెల 20 వరకు కొనసాగుతాయని నిర్వాహకులు ఆరా ఫౌండేషన్ యోగా గురువు కరిబండి రామకృష్ణ ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు చిన్న వయసు నుండి సృజనాత్మక శక్తులను పెంపొందించుకోవాలని ధర్మం వైపు పయనించాలని, తద్వారా ధర్మం వారి జీవితాన్ని పరిరక్షిస్తుందని చిన్నారులకు తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన అనేక కార్యక్రమాలు చిన్నారులకు నిర్వాహకులుతెలియజేశారు. రానున్న కాలంలో వారికి వ్యక్తిగత క్రమశిక్షణ మానవీయ విలువలు పెంపొందించే విధంగా, తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు ఉండేలా యోగ శిక్షణ కొనసాగుతుందని యోగా గురువు రామకృష్ణ తెలియజేశారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ఉచిత తరగతులు నిర్వహిస్తున్నామని, శిక్షణ అనంతరం అమృత హారం సహజ జ్యూస్ లు ఉచితము గా ఇస్తున్నాము అని ఈ సదవకాశాన్ని స్థానిక చిన్నారులు పెద్ద సంఖ్యలో వినియోగించుకుంటున్నారని, ఔత్సాహికులు పెరిగితే మరొక బ్యాచ్తో సేవలందించడానికి తాము సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరా ఫౌండేషన్ శిష్యులు సహాయ సహకారాలను అందిస్తున్నారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి గురువారం ఉదయం ద్విసహస్ర(సంస్కృతం, తెలుగు) అవధాని, పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ ఆలయానికి విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ కనక దుర్గమ్మ వారి దర్శనం చేయించి అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనము చేయగా ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదాలను, చిత్రపటం అందజేసారు. శ్రీ నాగఫణి శర్మ దేశంలోకెల్లా మొట్టమొదటి ఏకైక సంస్కృత, తెలుగు (ద్వి)సహస్ర అవధాని గా పేరొందారు. ఈ సందర్భంగా శ్రీ శర్మ శ్రీ దుర్గా మల్లేశ్వరులను పద్య రీతిలో కీర్తించారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. పునేఠా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేయగా అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని, శేషవస్త్రాని బహుకరించారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి శ్రీమతి వి. అనిత కుటుంబం



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి శ్రీమతి వి. అనిత కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దృనం అనంతరం వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదములను అందజేశారు.

## విజయవాడను పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

**: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**




విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- విజయవాడను పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం నగర పర్యటనలో భాగంగా ఎన్టీఆర్ కాలనీ, వెటర్నరీ కాలనీ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, ఫిలిం కాలనీ, భారతి నగర్, గురునానక్ కాలనీ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో పారిశుధ్యం, రహదారుల పరిస్థితి, మరుగుదొడ్ల నిర్వహణ, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నగరంలోని ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తక్షణమే తొలగించాలని సూచించారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోకుండా శానిటేషన్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ప్రజా మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్ని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా అవసరమైన మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విజయవాడను "గుంతలు లేని నగరం"గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. రహదారులపై ఎక్కడైనా గుంతలు కనిపించిన వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. నగరంలో నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. నిర్మాణ వ్యర్థాలను తప్పనిసరిగా ఎక్సల్ ప్లాంట్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పరిశ్రమల స్థాపనకు భూముల కొరత

**: ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**- నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టుకి బ్రేక్- జిల్లాకు పరిశ్రమలు తెచ్చేందుకు ప్రయత్నిస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారన్న ఎంపీ- జిల్లాలో బీసీ హాస్టల్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు- ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్- భారీగా తరలివచ్చిన ప్రజలు, సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీ- 30 మంది లబ్ధిదారులకు 22 లక్షల విలువైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ**





ఏలూరు, నేటి శుభోదయ ::: కొయ్యలగూడెం వద్ద తలపెట్టిన నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ఏర్పాటు నిర్ణయం విరమించు కున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. గురువారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీ మీడియాతో మాట్లాడారు. 90శాతం మంది రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చినప్పటికీ, కొందరు స్థానిక నేతలు ప్రజల్లో అపోహలు సృష్టించి, ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడంతో సమస్య ఏర్పడిందన్నారు. ప్రస్తుతానికి నేవీ డిపో ప్రాజెక్టు ఏర్పాటు పనులు ఆపివేసినట్లు ఎంపీ స్పష్టం చేశారు. కోకో సిటీ ఏర్పాటుకు భూముల పరిశీలన జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కోకో సిటీ ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పిన ఎంపీ, ఎక్కడ పెట్టేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. ఏలూరు పార్లమెంటులో అభివృద్ధి జరగాలని కోరుకుంటూ పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు తాను ప్రయత్నిస్తుంటే కొంతమంది అడ్డుపడటం దురదృష్టకరమన్నారు. ఏదేమైనా అభివృద్ధి పనులు ఆగకుండా చూస్తామన్నారు. ఆయిల్ పామ్ పంటకు మంచి భవిష్యత్తు ఉందని, జిల్లాలో పొగాకు సాగు చేస్తున్న రైతులు కూడా కొంతమేర పొగాకు పంటను తగ్గించుకొని, పామాయిల్ పంట వైపు మళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది ఆయిల్ పామ్ గెలలకు గతంలో ఎన్నడూ లేనంత మంచి ధర లభిస్తోందన్న ఎంపీ, భవిష్యత్తులో మరింత ధరలు పెరుగుతాయని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే 56 స్మశాన వాటికలకు నిధులు కేటా యించామని, అనేక చోట్ల నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. నూజివీడు ప్రాంతంలో ఇటీవలే కొన్ని పరిశ్రమలు వచ్చాయని, మరికొన్ని పరిశ్రమలు తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఏంటి వెల్లడించారు. పరిశ్రమల స్థాపనకు జిల్లాలో భూముల కొరత అడ్డంకిగా మారిందన్నారు. ఏలూరులో పబ్లిక్ లైబ్రరీ పునర్మాణ పనులు కూడా ఈ సంవత్సరంలోనే మొదలు పెడతామని అన్నారు. జిల్లాలో బీసీ హాస్టల్స్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ద్వారకాతిరుమల్లో ఒక కళ్యాణమండపం నిర్మాణానికి నాయి బ్రాహ్మణుల సంఘం తరపున కోరగా, నిబంధనలు సవరించి అనుమతులు మంజూరు చేయాల్సిందిగా ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరామని, త్వరలోనే అనుమతులు వస్తాయని ఆశిస్తున్నానన్నారు. ఏలూరు పార్లమెంటులో ప్రతి పల్లెకి రోడ్డు సౌకర్యం ఉండాలనేది తన లక్ష్యం అన్న ఎంపీ, ఇప్పటికే అనేక గ్రామాల్లో రోడ్లు నిర్మించామని, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మరికొన్ని రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు ఉదయం ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు 22 లక్షల విలువైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత 23 నెలల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన 1200 మంది లబ్ధిదారులకు సిఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించగలిగామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ అనంతరం ఎంపీ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. గ్రీవెన్స్ కోసం ప్రజలు భారీగా తరలి రావడంతో ఎంపీ క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎంపీ, వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేశారు. గ్రీవెన్స్ కార్యక్రమం ముగిసిన అనంతరం పెదపాడు మండలం కొత్తూరు వెళ్ళిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఈరోజు ఉదయం మరణించిన గ్రామ టీడీపీ నేత గోవిందరావు తండ్రి ఆవల పెద్ద సోమయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు.



## అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో 5 జేసీబీ వాహనాల ప్రారంభం



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- విజయవాడ నగర పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 జేసీబీ వాహనాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు, ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. విజయవాడ నగరంలో పారిశుధ్య, డ్రైనేజ్, ఘన వ్యర్థాల నిర్వహణ పనులను మరింత వేగవంతం చేయడానికి 74 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన 5 బ్యాక్‌హో లోడర్ జేసీబీ వాహనాలను రూ.2.22 కోట్ల వ్యయంతో సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో 5 జేసీబీ వాహనాలను ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. గతంలో ఈ ప్రాంత ప్రజలు చెత్త, డ్రైనేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బోండా ఉమా నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఉమా ప్రధాన కారణమని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. డ్రైనేజీలు, రోడ్లు, సుందరీకరణ పనులతో ప్రాంత రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చిన్నచిన్న పనులు కూడా జరగలేదని విమర్శించారు. గ్రేటర్ విజయవాడ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ ఎంపి కేశినేని శివనాథ్ నిరంతరం కేంద్రం నుండి నిధులు తీసుకువస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రతి నెల నిర్వహిస్తున్న "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ప్రత్యేక దృష్టి సారించడం వల్ల పారిశుధ్య నిర్వహణలో గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు. గతంలో ఈ ప్రాంతం చెత్త చెదారం, దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందికరంగా ఉండేదని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత "చెత్త నుండి సంపద" సృష్టించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎంపీ కేశినేని శివనాథ్ కృషికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పారిశుధ్య విభాగం అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ హిత జీవనమే భావితరాలకు భద్రత

**- సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు పూర్తిగా చెక్ పెట్టాలి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశముందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేసి పర్యావరణహితమైన గుడ్డ సంచులను ఉపయోగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం ఉదయం నిర్వహించిన నగర పర్యటనలో భాగంగా చిట్టినగర్, కొత్తపేట ప్రాంతాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధ అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యటనలో భాగంగా కొండ ప్రాంతంలోని ఒక దుకాణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న విషయాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వ్యాపారులతో మాట్లాడి ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులను గుడ్డ సంచులు తీసుకొచ్చేలా ప్రోత్సహించాలని వ్యాపారులకు సూచించారు. అదేవిధంగా, షాపుకు వచ్చిన ఒక వ్యక్తి చేతిలో ఉన్న ప్లాస్టిక్ కవరును స్వయంగా తీసుకొని, తన వద్ద ఉన్న గుడ్డ సంచిని అందజేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గుడ్డ సంచులు వంటి పర్యావరణ హిత మార్గాల ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ ఓటింగ్ ప్రక్రియలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్వయంగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయించి వారి అభిప్రాయాలను నమోదు చేయించారు. విజయవాడ నగర పరిశుభ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ ద్వారా తెలియజేయాలని, జాతీయ స్థాయి ర్యాంకుల్లో విజయవాడను ఉత్తమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ స్పెషల్ డ్రైవ్ లో నాలుగు లక్షల రూపాయల జరిమానా



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించినట్లు విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్కిల్-1 పరిధిలోని పలు వ్యాపార సంస్థలు, షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మొత్తం 20 షాపులను పరిశీలించామని తెలిపారు. ఈ తనిఖీలలో సుమారు 2 మెట్రిక్ టన్నుల సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై రూ.4 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ విక్రయించే వ్యాపార సంస్థల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందంతో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయని, అవి భూమిలో కలవకుండా కాలుష్యానికి కారణమవుతున్నాయని ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు, పేపర్ కవర్లు వంటి పర్యావరణహిత వస్తువులనే వినియోగించాలని వ్యాపారులు, వినియోగదారులకు సూచించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో శానిటరీ సూపర్వైజర్లు, 12 మంది శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడ్కో గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి

**బ్యాంకు రుణాల మంజూరులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి**

**: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వివిధ బ్యాంకర్లతో టీడ్కో గృహాల రుణాల మంజూరు, నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో టీడ్కో గృహాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం వేగవంతంగా పూర్తయ్యేందుకు బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. టీడ్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకు రుణాలను తక్షణమే మంజూరు చేసి నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. కాంట్రాక్టర్లు చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, వారు పూర్తి చేసిన పనుల మేరకు ఇన్‌స్టాల్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు. ఇలా చేయడం ద్వారా గృహ నిర్మాణాలు వేగవంతమై, ప్రజల సొంతింటి కల త్వరగా నెరవేరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావడానికి బ్యాంకులు, అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రుణాల మంజూరు ప్రక్రియను సరళతరం చేయాలని సూచించారు. అదేవిధంగా లబ్ధిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించి గృహాల నిర్మాణాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కంబాలపల్లిలో విద్యార్థులకు నగదు పురస్కారాలు



మహబూబాబాద్ / నేటి శుభోదయ : జిల్లా పరిషత్ హైస్కూల్ కంబాలపల్లిలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం ఘనంగా నగదు పురస్కారాలు, మెమెంటోలు అందజేశారు. ఉపాధ్యాయుడు రామసాయం శ్రీధర్ రెడ్డి చొరవతో నూకల కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత నూకల మహేందర్ రెడ్డి ఈ ప్రోత్సాహక బహుమతులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గిరిజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన దాత నూకల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కంబాలపల్లి పాఠశాల తన జీవితానికి పునాది వేసిందని, ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే 25 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తమ కుటుంబం ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. పేద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించి ఉన్నత హోదాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నిత్యశ్రీకి రూ. 10,000, కుమారి ఇందుకు రూ. 6,000, జస్వంత్ కుమార్ మరియు సాయి సాయినాథ్‌లకు రూ. 4,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అలాగే ఇతర ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ. 2,000 చొప్పున మొత్తం సుమారు రూ. 35 వేల నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీరిక వసంత ఉపేందర్ రెడ్డి, చీరిక వేణు రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, శ్రీనివాసరావు, సతీష్ కుమార్, సోమేశ్వర్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, ఆవునూరి రవి, గ్రామస్తులు ఏలియా, పొల్లు వెంకటరెడ్డి, చప్పిడి సైదులు, కొంపెల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సభ్యుల ఐక్యతతో భవన నిర్మాణం

**అభివృద్ధిపైనే ప్రధాన దృష్టి..**

**నిజామాబాద్ కార్పొరేషన్ కు రింగు రోడ్డు అవసరం..**

**కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 14 నేటి శుభోదయ :ప్రభుత్వంపై ఆధారపడకుండా కాలనీవాసులు ఐక్యతతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఓల్డ్ ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నగరంలోని అన్ని డివిజన్లలోకెల్లా అత్యధికంగా వ్యాపారులు,మేధావులు,విద్యావంతులు ఎన్జీవోస్ కాలనీలో ఉన్నారన్నారు. అందరి కృషితోనే అద్భుతమైన నిర్మాణం జరిగిందన్నారు. ప్రభుత్వ



సహకారం కూడా ఉండాలని,తన ఎమ్మెల్యే ఫండ్ వచ్చిన తర్వాత తన వంతు సహకారం అందిస్తానన్నారు. తన ట్రస్టు ద్వారా సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే పాత పనులపై అనేకసార్లు మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. తొందర్లో సీఎం ని కలిసి నగరాభివృద్ధి కోసం లేఖను అందించనున్నట్లు చెప్పారు. ఎలక్షన్ల ముందే రాజకీయమని,తర్వాత అందరినీ కలుపుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో కేంద్ర నిధులు పుష్కలంగా అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో మూడు జిల్లాలకు రింగ్ రోడ్డు కేటాయించారన్నారు. కానీ నిజామాబాద్ కి కేటాయించకపోవడం దురదృష్టకరమని వాపోయారు. రాష్ట్రంలో వరంగల్ తర్వాత అతిపెద్ద నగరం నిజామాబాద్ అని,అయినా మంజూరు చేయలేదన్నారు. అలాగే రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ మంజూరు కానీ నియోజకవర్గశీ నిజామాబాద్ ఒక్కటేనన్నారు. పక్కనే ఉన్న రూరల్ కు అందజేస్తున్నారు కానీ ఇందురుపై వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి,నూడా చైర్మన్ కేశ వేణు,వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,కార్పొరేటర్లు జ్యోతి,మురళి,నాగోల్ల లక్ష్మీనారాయణ,పరమేశ్వర్,మఠం పవన్,ప్రవీణ్ గౌడ్,అసోసియేషన్ అధ్యక్షుడు పోతనకర్ లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు వాసు,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి జీవన శైలి పై ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలి

**నేటి సమాజానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ" తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: నా చిన్నపుడు మాది ఉమ్మడి కుటుంబం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఆయన ను గండుగులపల్లి లో కలిసిన సందర్భంగా మాట్లాడిన మాటలు కొన్ని. ఇంట్లో అందరికీ వంట చేయడం, గేదెలకు పాలు తీయడం ఇలా ఇంటి నిర్వహణ అంతా రోజు ఒక పండుగ వాతావరణం లాగా ఉండేది. ఇంటి పనులు అజమాయిషీ మా నాయనమ్మ చూసుకునేవారు. ఏమి చదువుకున్నదో తెలియదు కానీ ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా చేసుకునేది అని మంత్రి తుమ్మల వివరించారు. సంక్రాంతి పండుగ వస్తుంది అంటే నేతి అరిసెలు చేయడానికి, రెండు నెలల ముందు నుంచి నెయ్యి చేసుకొని దాచుకునే వారు. అప్పుడు నాకు తెలిసి ఇన్ని ఎక్కువ సరుకులు కొనాల్సి వచ్చేది కాదు అని తెలిపారు. కూరగాయలు, పండ్లు అన్ని పండించుకునే వారు. కావలసినవి తయారు చేసుకుంటారు. సంవత్సరానికి ఒకటి రెండు సార్లు ఏలూరు(ఖమ్మం కంటే ఏలూరు దగ్గర) వెళ్లి సరుకులు తీసుకుని వచ్చేవారు. వాటిని సంవత్సరం మొత్తం వాడుకునే వాళ్ళం అని తెలిపారు. రాజకీయాల్లోకి రాకముందు వ్యవసాయం మీద ఎక్కువ సమయం కేటాయించే వాడిని అని చెప్పారు. అనుకోకుండా రాజకీయాల్లోకి రావడంతో ఇంటి భారం, వ్యవసాయం పనులు నా భార్య భ్రమరాంబ చూసుకోవడంతో నేను రాజకీయాలు చేసుకోవడం సులభం అయ్యింది అని తెలిపారు. ఏ రోజు ఇది కావాలి అని ఏనాడూ అడగలేదు. మళ్ళీ ఇప్పుడు వ్యవసాయం బాధ్యతలు చూసుకుంటున్నాను అని తెలిపారు. నాటికీ నేటికీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ లో చాలా మార్పులు గమనించాను అని తెలిపారు. ఒకటి, రెండు వస్తువులు అంగడిలో కొనుక్కునే దగ్గర నుండి ఈ రోజు ప్రతి వస్తువు కొనుక్కోవలసిన పరిస్థితిలో జీవిస్తున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖచ్చితంగా మన జీవన శైలి మార్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశంపై ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.

## నర్సింగ్ ఆఫీసర్ కు సేవా సృజన పురస్కారం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో నర్సింగ్ సూప రింటెండెంట్ గా పని చేస్తున్న ఎ. స్వరూపా రాణికి ప్రతిష్ఠాత్మక సేవా సృజన పురస్కారం (2026) ను అందుకున్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను పురస్కరించుకుని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో స్వరూపరాణికి పురస్కారం అందుకున్నారు. హైద్రాబాద్ లోని రవీంద్రభారతిలో గురువారం జరిగిన కార్యక్రమంలో స్వరూప రాణికి




ప్రధానం చేశారు. వైద్య రంగంలో గర్భిణీ లకు స్వరూప రాణి అందిస్తున్న సేవలు,గర్భిణీలు నార్మల్ డెలివరి కావడానికి ఎక్సర్ సైజ్ లను అంకిత భావంతో కూడిన సేవలు, వృత్తి పట్ల ఆమెకు ఉన్న నిబద్ధతను గుర్తించి అసోసియేషన్ అవార్డ్ ను అందజేసింది. అవర్ సక్సస్,అవర్ ఫ్యూచర్ ఎంపవర్డ్ నర్సెస్ సేవ్ లైఫ్స్ అనే నినాదంతో జరిగిన 50వ వార్షికోత్సవ వేడుకలో స్వరూపరాణి అవార్డ్ ను అందుకోవడం అభినందనీయం. ఈ అవార్డ్ ప్రధానోత్సవంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆదిలక్ష్మి,కోశాధికారి స్వర్ణలత,ప్రధాన కార్యదర్శి లలిత చేతుల మీదుగా స్వరూపరాణి పురస్కారం అందుకున్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ ఉద్యోగులు స్వరూపరాణికి అభినందలు తెలియజేశారు.

## మహిళ భవనం నిర్మాణ శంకుస్థాపన



(నిజామాబాద్ రూరల్, సిరికొండ, నేటి శుభోదయ ప్రతినిధి )ఈరోజు నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి గారి ఆదేశాల మేరకు సిరికొండ మండలం ముసినగర్ గ్రామంలో సుమారు ?10 లక్షల విలువగల మహిళ భవనం (వివో బిల్డింగ్) నిర్మాణ పనులను డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ వెల్మ భాస్కర్ రెడ్డి గారు శంకుస్థాపన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముసినగర్ గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్ గారు, నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు మహేందర్ గారు, గ్రామ శాఖ అధ్యక్షులు ధెగవత్ మోహన్ గారు, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్ గారు, సర్పంచ్ తండా సర్పంచ్ శోభ జీవన్ గారు, గడ్డమీద తండా సర్పంచ్ కేతవత్ రాంసింగ్ గారు, సర్పంచ్ సంతోష్ గారు, మోజిరాం గారు, గడ్కోల్ గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గారు, ఉప సర్పంచ్ ధోని మోహన్ గారు, ఉప సర్పంచ్ లైనా శ్రీకాంత్ గారు, రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బంజారా నాయకులు మాలవత్ సంతోష్ నాయక్ గారు, మాజీ ఎంపీటీసీ నౌశీలాల్ గారు, మాజీ సర్పంచ్ భూసా దేవరాజ్ గారు, ఆకుల జగన్ గారు, సన్నీ గౌడ్ గారు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేయాలి

**బండి సంజయ్ ను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి.**

**పిఓడబ్ల్యూ, పివై ఎల్ పిడిఎస్యు, ఐఫ్టియు, ఎఐకెఎంఎస్ నాయకుల డిమాండ్**




మహబూబాబాద్ / నేటి శుభోదయ : మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్ పై కేసు నమోదై వారం రోజులు నడుస్తున్నా ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని, తక్షణమే ఫోక్సో నిందితుడైన బండి భగీరథ్ ను అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బయ్యారంలో పిఓడబ్ల్యు, పివైఎల్, పిడిఎస్యు, ఐఎఫ్టీయూ ,ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ సెంటర్లో ధర్నా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పూకే పద్మ, పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం ప్రసంగిస్తూ మైనర్ బాలికను ప్రలోభ పెట్టి అఘాయిత్యానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ ని ఇంతవరకు అరెస్టు చేయలేదని, ఇదే నేరానికి సామాన్యులు వడిగడితే ఆఘమేఘాల మీద అరెస్టు చేయడం లేదా ఎన్కౌంటర్ చేయడం లాంటి చర్యలకు పాల్పడే పోలీసు యంత్రాంగం కేంద్రమంత్రి తనయుడి విషయంలో ఎందుకు ఉదాసీనంగా ఉంటుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన అత్యాచార నేరస్తున్ని రక్షించడానికి రాసి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగానే నిరసన వ్యక్తం చేసిన వారిని అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారని వారు విమర్శించారు. కేసును మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధితులను పిలిపించుకొని బెదిరించాడని, తన కుమారుడి రక్షణ కోసం నేరాన్ని మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి హోదాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని అధికారంలో ఉన్నటువంటి వారి యెడల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వారన్నారు. బండి భగీరథ్ ని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు పూనుకోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నేతగాని రాకేష్, రామగిరి బిక్షం, భానోత్ నర్సింహ, తోకల వెంకన్న, గుడిబోయిన రమేష్, మేకపోతుల నాగేశ్వరరావు, సజ్జా జలంధర్, మెంగు భగవాన్, కొదుమూరి నాగేశ్వరరావు, మేరుగుమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అవగాహన లేకపోతే నిరక్షరాస్యులే

**- కొనసాగుతున్న విద్యా వారోత్సవాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలలో నాలుగో రోజు నాలుగు విభిన్న కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపాల్ డా. మొహ్మద్ జాకిరుల్లా ఆధ్వర్యంలో జరిగాయి. ఇంగ్లీష్- కంప్యూటర్ సైన్స్ విభాగాలు నిర్వహించిన డిజిటల్ ట్రైనింగ్ ఫర్ ఫ్యాకల్టీ కార్యక్రమంలో చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి డా. వి. సుదర్శన్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రస్తుత డిజిటల్ యుగంలో వేగవంతంగా మారుతున్న సాంకేతిక మాధ్యమాలను అధ్యాపకులు ఎప్పటికప్పుడు అవగాహన తో ఉండాలని సూచించారు . అనంతరం నూతనంగా కళాశాలకు వచ్చిన ఏఈడిపి కోర్సులైన బి.కాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్, బి.ఎస్.సి హెల్త్ కేర్ కోర్సుల అప్రెంటిస్ షిప్ విధి,విధానాలు కోర్సుల తీరుతెన్నుల గురించి కళాశాల విద్యా కమిషనరేట్ నుంచి వచ్చిన ప్రతినిధులు అధ్యాపకుల సందేహాలను నివృత్తి చేశారు. తరువాత కళాశాల భాగ్య హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ జి. చేతన్ వడదెబ్బ,బి.పీ, షుగర్ క్యాన్సర్ గురించి అవగాహన చైతన్యాన్ని కలుగజేశారు. చివరగా ప్రస్తుతం బోధనా రంగంలో ఉన్న కళాశాల పూర్వ విద్యార్థులైన ఇల్లందు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. చిన్నప్పయ్య ,మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి, నేషనల్ బెస్ట్ టీచర్ జిల్లా పాఠశాల మానిటరింగ్ ఆఫీసర్. పెసర ప్రభాకర్ రెడ్డి . వివిధ కళాశాలల్లో పనిచేస్తున్న డిగ్రీ అధ్యాపకులు పాఠశాల విద్యలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాల్గొని తమ అపూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు విద్యా వారోత్సవాల వలన తాము చదువుకున్న కళాశాల లో అడుగులు వేయడం గొప్ప స్ఫూర్తినిస్తుందని పాత మధురాలను పంచుకున్నారు అనంతరం ఘనంగా సన్మానించారు..కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి,డా. సీహెచ్ శ్రీనివాస్,ఐ. క్యూఏసి కోఆర్డినేటర్ డా. ఎం. సునంద, కార్యక్రమాల సమన్వయకర్తలు,డా. జి. వీరన్న , చందా సుధాకర్, డా. ఏ నర్సమ్మ డా. షేక గౌసియా బి. వెంకటేశ్వర్లు, డా. కె. నాగేశ్వరరావు,డా. బి. వేణుమాధవ్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాణిగారితోట అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నారాయణ



విజయవాడ, మే 14 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ గురువారం విజయవాడ రాణిగారితోట సాయిబాబా గుడి సమీపంలోని అన్న క్యాంటీన్‌ను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో ఉన్న సదుపాయాలు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ముఖ్యంగా ప్లేట్లు శుభ్రపరుస్తున్న విధానం, ఆహారం వడ్డించే ప్రాంతాల్లో పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. అలాగే క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్, కూలర్లు, దోమతెరలు, ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర రూ. 5 చెల్లించి టోకెన్లు తీసుకుని అందరితో కలిసి క్యాంటీన్‌లో భోజనం చేశారు. భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి, వారికి అందుతున్న ఆహారం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌లో ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరంగా అందిస్తున్నారని తెలిపారు. పేదవారికి నాణ్యమైన ఆహారం అందించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 లక్షల మంది అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకుంటున్నారని మంత్రి నారాయణ తెలిపారు. అన్న క్యాంటీన్లను కొనసాగించాలని ప్రజలు ఎంత కోరినా గత ప్రభుత్వం వాటిని మూసివేసిందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. వారంలో ఒకరోజు మున్సిపల్ కమిషనర్లు అన్న క్యాంటీన్లలో భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా కొత్తగా అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.

## మహిళలు మరియు చిన్నారుల రక్షణే లక్ష్యం

**యాడికిలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**యాడికి మే 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ**



నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాల నియంత్రణ, వారి భద్రతపై గురువారం యాడికి శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు తమపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించి, ఆపదలో ఉన్నవారు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. ఐసిడిఎస్ ప్రతినిధి విజయకుమారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే డ్వాక్రా ఏపీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన మరియు పొదుపు సంఘాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సదస్సులో మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పొదుపు సంఘాల మహిళలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో మంత్రి నారా లోకేష్ చేపట్టిన నేస్తం బడికిరా



పెనమలూరు, మే 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయటంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన నేస్తం బడికి రా అనే కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోరంకి మరియు మండల ప్రాథమిక పాఠశాల పోరంకి సంయుక్తంగా అనుమోలు ప్రభాకర్ రావు మరియు ఇతర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రభు నగర్ లో ఉన్న ఎస్టీ ఏరియాలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు మాట్లాడుతూ పిల్లలను అందరినీ ప్రతిరోజు పాఠశాలకు పంపడం వల్ల మన జీవితాలు మెరుగుపడతాయని ఆ విధంగా పంపిన యెడల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు అదే విధంగా వారికి మెరుగైన వసతులు కల్పించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుమలత మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రతిరోజు బడికి పంపవలసిన అవసరాన్ని గురించి తల్లిదండ్రులకు వివరించారు అలాగే పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ ,తల్లికి వందనము పథకం మధ్యాహ్న భోజన పథకం తదితర వివరాలన్నింటినీ కూడా తల్లిదండ్రులందరికీ అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల పోరంకి ప్రధానోపాధ్యాయులు శ్యాంప్రసాద్ గారు కోయ ఆనంద ప్రసాద్ బొంగరాల అబ్బురం చెన్నుపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణ చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి కి వినతిపత్రం అందచేసిన నాయకులు



మల్కాజిగిరి, మే 14 (నేటి శుభోదయ) చెరువుల సుందరీకరణ చేయాలని ముఖ్యమంత్రి రేవంతరెడ్డి కి మైనంపల్లి హనుమంతన్న ఆదేశాల మేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు .ఈస్ట్ ఆనంద్ బాగ్ బండ చెరువు,సఫిలగూడ చెరువు,బండ చెరువు, రామకృష్ణ పురం చెరువు ఈ మూడు చెరువులకు సుందరికరణకు కాలనీ వాసులతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మల్కాజ్గిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శ్రీనివాస్, మల్కాజ్గిరి ఇంచార్జ్ లక్ష్మీకాంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్లు మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు మైనార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రం అందచేయడం జరిగిందన్నారు.



## జుట్టు కోసం కొబ్బరినూనెను వాడాలా.. లేక కొబ్బరిపాలనా..?



జుట్టు పొడవుగా, ఒత్తుగా ఉండేలా ఎన్నో రకాల ఉత్పత్తులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మీరు మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఈ ఫ్యాన్సీ ఉత్పత్తులను ఉపయోగిస్తుంటే, మీరు తప్పనిసరిగా అందులో మార్పులు చేయవలసి ఉంటుంది. జుట్టు అందాన్ని పెంపొందించుకోవడానికి ఒకవైపు మార్కెట్‌లో లభించే కెమికల్ ప్రొడక్ట్స్‌ను వాడుతూనే, మరోవైపు కొందరు ఇంటి నివారణల సాయం కూడా తీసుకుంటారు. జుట్టు సంరక్షణ పేరు వినగానే చాలా మందికి కొబ్బరినూనె గుర్తుకు వస్తుంది. దేశంలోని చాలా మంది ప్రజలు కొబ్బరి నూనెతో తలకు మసాజ్ చేయడానికి ఇష్టపడతారు. ఇది మీ జుట్టును మూలాల నుండి కండిషన్ చేస్తుంది మరియు పోషణను కూడా అందిస్తుంది. అయితే మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను కూడా అప్లై చేసుకోవచ్చు. ఆరోగ్యకరమైన జుట్టు కోసం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలు.. రెండింటిలో ఏది వాడాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం. ఈ రోజుల్లో, చాలా మంది జుట్టుకు నూనె రాయడానికి ఇష్టపడడం లేదు. అటువంటి పరిస్థితిలో మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను అప్లై చేయవచ్చు. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ జుట్టుకు అంతర్గత పోషణను అందిస్తాయి. అయితే, పొడవాటి జుట్టు కోసం మనం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలను అప్లై చేయాలా అనే ప్రశ్న తరచుగా చాలా మంది మనస్సులో ఉంటుంది. ఆరోగ్యకరమైన జుట్టు కోసం మీరు ఈ రెండింటిలో దేనిని అప్లై చేయాలి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నూనె మీ జుట్టును లోపలి నుండి కండిషన్ చేయడానికి సహాయపడుతుంది. పొడి, దెబ్బతిన్న మరియు నిస్తేజమైన జుట్టు కోసం కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్, విటమిన్లు ఇ మరియు కె మరియు ఐరన్ పుష్కలంగా ఉంటాయి, దీని కారణంగా తలకు మరియు జుట్టుకు అవసరమైన పోషణ లభిస్తుంది. కొబ్బరి నూనెలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉంటాయి, దీని కారణంగా ఇది చుండ్రు మరియు ఇతర స్కాల్ప్ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో, రుతుపవనాల సమయంలో స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌ను నివారించడానికి మీరు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. మీరు వేడి స్టైలింగ్ సాధనాలను ఉపయోగించే ముందు కొబ్బరి నూనెను కూడా ఉపయోగించవచ్చు. ఇది మీ జుట్టు పాడవకుండా కాపాడుతుంది. కొబ్బరి పాలు దాని మాయిశ్చరైజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి, ఇవి మీ తల చర్మం మరియు జుట్టును హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతాయి. మీ జుట్టు చాలా పొడిగా లేదా నిర్జీవంగా ఉంటే, మీరు కొబ్బరి పాలతో హెయిర్ మాస్క్‌ని సిద్ధం చేసుకోవచ్చు. కొబ్బరి పాలలో విటమిన్ సి, ఇ, బి1, బి3, బి5 మరియు బి6 వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అదనంగా, ఇందులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం మరియు సెలీనియం కూడా ఉంటాయి, ఇది మీ జుట్టును ఆరోగ్యంగా మరియు మృదువుగా చేస్తుంది. కొబ్బరి పాలలో పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది, దీని కారణంగా జుట్టు నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, జుట్టు రాలడాన్ని నివారించడం ద్వారా జుట్టు పెరుగుదలను పెంచడంలో సహాయపడుతుంది.

## ఈ హెర్బల్ డ్రింక్స్ తీసుకోండి

### కొలెస్ట్రాల్ మరియు గుండె సమస్యలకు చెక్ పెట్టండి.!



మనం ఉన్న ఈ ఆధునిక కాలంలో జీవన శైలి మరియు చెడు ఆహార అలవాట్ల వలన ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాం.అందులో చాలా మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారు. గుండె సమస్యలు వచ్చేందుకు చాలా కారణాలు కూడా ఉన్నాయి. అయితే గుండె రక్తనాళాల్లో ఫలం అనేది పేరుకుపోయి దానికి అడ్డుపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ మరియు కాల్షియం ఇతర రక్త భాగాలలో కూడా తయారు అవుతుంది. అలాగే రక్తనాళాల్లో మందపాటి పోర అనేది ఏర్పడడం వలన కూడా రక్తప్రసరణ జరగదు. దీనిని నియంత్రించేందుకు ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తీసుకోవడం చాలా అవసరం. ఇది కొలెస్ట్రాల్ ను బయటికి పంపేందుకు,హృదయ ఆరోగ్యాన్ని కాపాడేందుకు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు మనం చూద్దాం.. నిమ్మరసం ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఈ నిమ్మ రసాన్ని గనక తీసుకున్నట్లయితే గుండె ఆరోగ్యంగా మారుతుంది. అలాగే ఇది గుండె రక్తనాళాలను సహజంగానే బాగుచేస్తుంది. నిమ్మకాయ లో ఉండే సిట్రస్ యాసిడ్ ఫలకాన్ని తొలగించి రక్తప్రసరణకు ఎంతో మెలు చేస్తుంది. దీని వలన జీవ క్రియ కూడా ఎంతో మెరుగ్గా ఉంటుంది. అలాగే గుండె ఆరోగ్యం కూడా ఎంతో బాగుంటుంది.. పసుపు, మిరియాల పాలు : దీనిలో యాంటీ ఇన్ఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఈ పాలను తీసుకున్నట్లయితే రక్తనాళాల్లో ఫలకం అనేది తయారవ్వకుండా చూస్తుంది. అంతేకాక గుండె సమస్యల ప్రమాదాలను కూడా నియంత్రిస్తుంది. అయితే ఒక గ్లాసు వేడి పాలల్లో కొద్దిగా పసుపు మరియు చిటికెడు మిరియాల పొడిని వేసుకొని తాగితే చాలా మంచిది ఉసిరి రసం : ఉసిరి రసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనిని కూడా కాళీ కడుపుతో తీసుకున్నట్లయితే గుండె కండరాలు ఎంత మెరుగ్గా తయారవుతాయి. అలాగే కొలెస్ట్రాల్ మరియు వాపు ను కూడా నియంత్రిస్తుంది మెంతుల నీరు : మెంతులను గనక నానబెట్టుకొని ఆ నీటిని కనుక తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తుంది. మెంతులను రాత్రి టైం లో నీటిలో నానబెట్టుకొని ఉదయం లేవగానే తీసుకుంటే మంచిది. దీని వలన రక్తనాళాల్లో పోర అనేది తగ్గుతుంది.అలాగే గుండె పనితీరు కూడా ఎంతో మెరుగుపడుతుంది వెల్లుల్లి టీ : వెల్లుల్లి ఆరోగ్యానికి ఎంతో మంచిది. వెల్లుల్లి గుండె ఆరోగ్యానికి కూడా ఎంతగానో రక్షిస్తుంది. దీనిని టీ రూపంలో తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ కూడా తగ్గి రక్తనాళాల మందాన్ని కూడా నియంత్రిస్తుంది. మీరు ప్రతిరోజు గనుక గార్లిక్ టీ ని తీసుకున్నట్లయితే రక్తనాళాల్లోని అడ్డంకులు కూడా సహజంగా తొలగిపోతాయి గ్రీన్ టీ : గ్రీన్ టీ ని తీసుకోవటం వలన బరువు కూడా తొందరగా తగ్గుతారు. అలాగే గుండె రక్తనాళాలను శుద్ధి చేయటానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే బ్రేక్ ఫాస్ట్ తర్వాత ఒక కప్పు గ్రీన్ టీ తీసుకున్నట్లయితే గుండె రక్తనాళాలు ఎంతో శుభ్రంగా ఉంటాయి. అలాగే గుండె సమస్యలు కూడా దూరం అవుతాయి. అల్లం దాల్చిన చెక్క టీ : గుండె ఆరోగ్యాన్ని రక్షించడంలో ఈ రెండు కూడా ముందు వరుసలో ఉంటాయి. అలాగే అల్లం రక్తనాళాల వాపును కూడా నియంత్రిస్తుంది. అయితే దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. అంతేకాక రక్త ప్రసరణ కూడా ఎంతో మెరుగుపడేలా చేస్తుంది. ఈ రెండిటిని కలిపి టీలా చేసుకొని తాగినట్లయితే మీ బాడీలోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది.అలాగే గుండె రక్తనాళాలు సక్రమంగా పని చేయటంలో కూడా సహాయం చేస్తుంది

## ఈ ఐటమ్స్ తో కలిపి టీ తాగుతున్నారా.. అయితే జర జాగ్రత్త



చాలా మంది ఉదయం టీతో ప్రారంభిస్తారు. కొంతమందికి ఇది చాలా ఇష్టం, వారు రోజుకు చాలా కప్పుల టీ తాగుతారు. కొందరికి టీతో పాటు ఏదైనా తినే అలవాటు ఉంటుంది. వీటిలో రోటీ, బిస్కెట్లు లేదా పకోడాలను ఇష్టపడతారు. టీతో కొన్ని పదార్థాలు తినడం ప్రమాదకరం, అయితే టీతో పాటు తీసుకుంటే చాలా తీవ్రమైనది కావచ్చు. ఈ విషయం ఏంటో తెలుసుకుందాం చాలా మంది టీ, స్నాక్స్ కలిసి తినడానికి ఇష్టపడతారు. ఇంట్లో అతిథులకు టీతోపాటు పకోడాలు కూడా ఇస్తారు, అయితే ఈ కాంబినేషన్ అనేక సమస్యలను పెంచుతుందని చాలా తక్కువ మందికి తెలుసు. నిజానికి, టీతో పాటు ఉప్పు లేదా గింజలు తినడం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఏదైనా ఉప్పగా ఉండే పదార్థం టీతో ప్రతిస్పందిస్తుంది, దీని వలన కడుపు నొప్పి వస్తుంది. టీలో టానిన్లు ఉంటాయి, ఇవి ఉప్పులో ఉండే ఇనుము మరియు ఇతర పోషకాలను నాశనం చేస్తాయి. టీతో పకోడీలు తింటే జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. ఇది అనేక ఇతర కడుపు సంబంధిత సమస్యలను కలిగిస్తుంది, కాబట్టి టీతో ఉప్పు లేదా శనగ పిండి పదార్థాలను ఎప్పుడూ తినకూడదు. పుల్లటి చీజ్ లేదా నిమ్మకాయతో చేసిన ఏదైనా టీతో తినకూడదు. నిజానికి, నిమ్మలో ఉండే ఆమ్ల మూలకాలను కలపడం ద్వారా టీ కడుపులో ఆమ్లాన్ని సృష్టించగలదు. దీని కారణంగా గుండె మంట సంభవించవచ్చు.

# ఏ వయసులో ఏ ఆహారం





ఆహారానికి వయసు ఉండదు కానీ, ఏ వయసుకు తగ్గ ఆహారం ఆ వయసులో తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయంటున్నారు పోషకాహార నిపుణులు. ఎదిగే వయసు పిల్లలు తీసుకోవలసిన ఆహారంలో ఉండవలసినవి వృదులు తీసుకోవలసిన ఆహారం ఒకటి కాదు. అదేవిధంగా టీనేజీ అమ్మాయిలు, యాభైలలో ఉండే స్త్రీలు వేర్వేరు ఆహారాలు తీసుకోవాలి. ఇంతకీ ఏ వయసు వారు ఏ ఆహారం తీసుకుంటే మంచిదో చూద్దామా? ఇప్పుడు పిల్లలు తినే ఆహారంలోప్రోటీన్లు తక్కువబీ పిండి పదార్థాలు, కొవ్వులు ఎక్కువ ఉంటున్నాయి. ఇలాంటి ఆహారం తినటం వల్ల వయసుకు తగిన పెరుగుదల ఉండదు. అధిక బరువు, హార్మోన్లలో మార్పుల లాంటి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి ఈ వయసు నుంచే సమతులాహారం ఇస్తూ ఆహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోగలిగితే భవిష్యత్తులో హైపర్‌టెన్షన్, మధుమేహం, రక్తపోటు మొదలైన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి కాబట్టి గుడ్లు, ఆకుకూరలు, తాజాపళ్లు, కూరగాయలుˇబాదం, వాల్‌నట్స్, వేరుసెనగˇగోధుమలు, పెసలు, పాలు, వెన్న, పెరుగు మాంసం, చేపలు, జున్ను రాజ్మా, సెనగలు, బొబ్బర్లు, సాయంత్రం అల్పాహారంగా బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొక్కజొన్నలాంటివి ఇవ్వాలి.

### 15 నుంచి 25 ఏళ్ల వయసు

తక్కువ నూనె, తీపి, మసాలాలతో రుచికరమైన స్నాక్స్ వండే విధానాలను నేర్చుకుని పిల్లల మనసు గెలవగలిగితే బజార్లో దొరికే ఫాస్ట్ ఫుడ్స్‌కు పిల్లలు ఆకర్షితులవకుండా ఉంటారు ˇఅలాగే మాంసాహారం వండేటప్పుడు ఎక్కువ నూనెలో వేయించకుండా ఆవిరి మీద ఉడికించి ఇవ్వాలి మాంసాహారంతోపాటు కూరగాయలు కూడా ఇవ్వాలి ఆహారంలో తగినంత పీచు పదార్థం ఉండేలా చూసుకుంటే పోటీన్ ఫుడ్ వల్ల మలబద్ధకం తలెత్తకుండా ఉంటుంది ఉదయం అల్పాహారంలో బ్రెడ్, శాండ్‌విచ్‌లకు బదులుగా గోధుమ రవ్వతో చేసిన పెసలతో చేసిన పొంగల్, పెసరట్టు, రాగి, క్యారట్ ఇడ్లీ లాంటివి ఇవ్వాలి కేక్‌ల తయారీలో డ్రై ఫ్రూట్స్, పళ్ల ముక్కలు ఎక్కువగా వాడాలి బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొలకలు అందుబాటులో ఉంచాలి ఫ్రిజ్ ట్రేలలో చాక్లెట్లు, బిస్కెట్లకు బదులుగా పళ్లు, సలాడ్లు, పాలు, గుడ్లు ఉంచాలి. ఎక్కువగా ఆటలాడుతూ ఉంటారు కాబట్టి రోజుకి కనీసం గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినేలా చూసుకోవాలి. ఉదయం, సాయంత్రం కలిపి కనీసం అర లీటరు పాలు తాగేలా చూసుకోవాలి ఉడికించిన సెనగలు, బొబ్బర్లు ఎక్కువ సమయంపాటు శక్తినిస్తాయి. కాబట్టి బాస్కెట్‌బాల్, క్రికెట్‌లాంటి ఆటల్లో పాల్గొనే పిల్లలకు వీటిని శ్నాక్స్‌గా ఇస్తూ ఉండాలి. టీనేజ్‌లో... కొంతమంది టీనేజర్లు...మరీ ముఖ్యంగా అమ్మాయిలు బరువు పెరిగిపోతామనే బెంగతో తగినంత ఆహారం తీసుకోకుండా పోషక లో?లకు గురవుతూ ఉంటారు. ఇలాంటి టీనేజర్లను కనిపెట్టి తల్లులు పాష్టికాహారం వల్ల భవిష్యత్తులో ఒరిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించాలి చిన్న వయసు నుంచే శరీరానికి పోషకాలు అందిస్తూ గర్భం దాల్చే సమయానికి శరీరాన్ని ఎలా సన్నద్ధం చేయాలో, అలా చేయకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో వివరించాలి ఉదయం అల్పాహారం స్కిప్ చేయకుండా చూసుకోవాలి తగినంత క్యాల్షియం, ప్రోటీన్ తీసుకుంటూ వ్యాయామం చేస్తే ఎత్తు పెరగటంతో?టు, చక్కటి శరీర సౌష్టవం కూడా సొంతమవుతుంది.

### 45 ఏళ్ల నుంచి వృద్ధాప్యం వరకూ...

ఈ వయసు స్త్రీలలో హార్మోన్ల స్రావాలు తగ్గిపోతాయి కాబట్టి శరీరం కాల్షియంను శోషించుకునే శక్తి కోల్పోతుంది. ఫలితంగా ఎముకలు, కీళ్ల నొప్పులు మొదలవుతాయి. పురుషుల్లో కండరాలు పటుత్వం కోల్పోతాయి కాబట్టి క్యాల్షియంను సప్లిమెంట్ల రూపంలో తీసుకోవటం అవసరం. దీంతోపాటు మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజ లవణాల సప్లిమెంట్లను వైద్యుల సూచనమేరకు వాడాలిˇఈ వయస్కుల్లో కంటి చూపు, జ్ఞాపకశక్తి తగ్గిపోతూ ఉంటుంది. బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే కాలిఫ్లవర్, క్యారెట్, చిలకడ దుంపలు, గుమ్మడికాయ మొదలైనవి తీసుకోవాలిˇవాల్‌నట్స్, బాదం కూడా ఎక్కువగా తినాలి.

## వెళ్లొద్దామా భూటాన్.. తక్కువ ధరలోనే ఐఆర్సీటీసీ ప్యాకేజీ..



సమ్మర్లో టూర్ వెళ్దామని వెళ్లలేకపోయారా? దగ్గరలోని ఏదైనా టూరిస్ట్ స్పాట్ కి.. అవకాశం ఉంటే వేరే దేశానికి వెళ్లాలని ఆలోచన చేస్తున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. మన పొరుగు దేశమైన భూటాన్ ను సందర్శించడానికి భారతీయ రైల్వేకు చెందిన ఐఆర్సీటీసీ కొత్త ప్యాకేజ్ ను తీసుకొచ్చింది. సాధారణంగా జూన్ లో స్కూళ్లు, కళాశాలలు రీ ఓపెన్ అవడం.. జూలైలో వర్షాలు బాగా కురుస్తాయి కాబట్టి ఎక్కడైనా టూర్ వెళ్లాలన్నా కాస్త ఇబ్బంది. అందుకే ఆగస్టులో అయితే కాస్త తీరిక దొరకుతుంది. సరిగ్గా ఆ నెలలోనే ఐఆర్సీటీసీ భూటాన్ టూర్ ప్యాకేజీని అందిస్తోంది. తక్కువ బడ్జెట్లో విదేశాలకు వెళ్లాలను ప్లాన్ చేసుకునే వారికి ఇది సరైన డెస్టినేషన్. స్నేహితులతో వెళ్లాలన్నా, కుటుంబాలతో, పిల్లలను తీసుకొని వెళ్లాలన్నా.. హనీమూన్ ట్రిప్ వేయాలన్నా ఇదే సరైన వేదిక. ఇక్కడ మీకు చూడటానికి చాలా ప్రదేశాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఐఆర్సీటీసీ భూటాన్ టూర్ కి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడూ చూద్దాం..

### ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్..

మీరు ఆగస్టు నెలలో భూటాన్‌కు ట్రిప్ ప్లాన్ చేస్తున్నట్లయితే, మీరు ఐఆర్సీటీసీ ప్యాకేజీని తీసుకోవచ్చు. వాస్తవానికి, ఆగస్టు నెలలో, ఐఆర్సీటీసీ 7 రాత్రులు, 8 పగళ్లు ప్రత్యేక ప్యాకేజీతో వచ్చింది. దీనిలో మీరు భూటాన్‌లోని 3 అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. ఐఆర్సీటీసీ ఈ ప్యాకేజీకి ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్ అని పేరు పెట్టింది. భూటాన్ విత్ కామాఖ్య టెంపుల్ ఎక్స్ చెన్నై ప్యాకేజీ పేరుతో ఈ టూర్ ఆగస్టు 15న చెన్నైలో ప్రారంభమవుతుంది.

### ఈ ప్యాకేజీలో ఇవి ఉంటాయి..

ఈ ప్యాకేజీలో మీరు పారో, పునాఖాతో పాటు భూటాన్ రాజధాని థింపూని సందర్శిస్తారు. ట్రావెలింగ్ మోడ్ విషయానికి వస్తే మీరు విమానంలో భూటాన్ చేరుకుంటారు. మీరు ఇండిగో ఎయిర్‌లైన్స్, డ్రక్ ఎయిర్ విమానాల ద్వారా చెన్నై నుంచి గౌహతి మీదుగా పారోకి ప్రయాణిస్తారు. విమాన టికెట్ ఎకానమీ క్లాస్‌గా ఉంటుంది. ఈ ప్యాకేజీలో మీరు త్రీ స్టార్ హోటల్‌లో బస చేసే అవకాశం ఉంటుంది. ఇందులో మీరు పారోలో 3 రాత్రులు, థింపులో 2 రాత్రులు, పునాఖా, గౌహతిలో ఒక్కొక్క రాత్రి గడుపుతారు. మూడు భోజనాలు ఈ ప్యాకేజీలో ఉంటాయి. ఇందులో 7 బ్రేక్‌ఫాస్ట్‌లు, 7 లంచ్‌లు, 7 డిన్నర్లు ఉంటాయి.

### ఏం చూస్తామంటే..

ఈ ప్యాకేజీలో, మీరు సైట్‌ను వీక్షించడానికి రోలర్ కోస్టర్/కోస్టర్‌పై వెళ్తారు. సైట్ సీన్‌లో ప్రవేశ టికెట్ కూడా ఉంటుంది. ప్యాకేజీలో మీరు థింపు, పారో, పునాఖాలోని అనేక ప్రదేశాలను చూడగలుగుతారు. అలాగే, తిరిగి వచ్చినప్పుడు గౌహతిలోని కామాఖ్య ఆలయాన్ని కూడా సందర్శిస్తారు. ఈ ప్యాకేజీలో ఇంగ్లీష్ మాట్లాడే టూర్ గైడ్ కూడా ఉంటుంది. ఇది కాకుండా, టూర్ మేనేజర్ సర్వీస్, భూటాన్ కోసం అనుమతి, భూటాన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఫీజు, టీసీఎస్, జీఎస్టీ వంటివి ప్యాకేజీలోనే కవర్ అవుతాయి.

### ప్యాకేజీ ధర..

షేరింగ్ ప్రాతిపదికన ముగ్గురు వ్యక్తులు ఈ ప్యాకేజీని బుక్ చేసుకుంటే, ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.87,800. అదేవిధంగా ఇద్దరు వ్యక్తుల ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.92,000. ఎవరైనా ఈ ప్యాకేజీని ఒకే వ్యక్తికి మాత్రమే బుక్ చేస్తే, అతను రూ. 1,06,500 చెల్లించాలి. పిల్లలకు ఈ ప్యాకేజీ ధర రూ.74,500 నుంచి రూ.68,900. మీరు ఐఆర్సీటీసీ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో మీరు ఐఆర్సీసీటీసీ కార్యాలయానికి వెళ్లవలసి ఉంటుంది.

## చల్లని బీర్ తాగితే .. చక్కని ఆరోగ్యం..అధ్యయనాలు ఏం చెబుతున్నాయో తెలుసా..



మనలో చాలా మంది బీరు తాగడం గురించి భిన్నాభిప్రాయాలను కలిగి ఉంటారు.కొందరు బీరు తాగే వ్యక్తులపై ఏకంగా తాగుబోతులనే ముద్ర వేస్తూ ఉంటారు.అయితే బీరు తాగడం వల్ల మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.ఎక్కువ మోతాదులో బీరు తీసుకోవడం వల్ల శరీరానికి నష్టమే అయినప్పటికీ తగిన మోతాదులో బీరును తీసుకుంటే శరీరానికి చాలా మంచిదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

వాతావరణం హాట్ హాట్‌గా ఉన్నప్పుడు ఒక చల్లని బీర్ కొడితే ఎలా ఉంటుంది? ఆ మజాయే వేరు కదా! అవును, మరి. మజాగానే ఉంటుంది. అయితే దాని టేస్ట్ తెలిసిన వారికే ఆ మజా అందుతుంది. లేదంటే అందదు. అంటే డ్రింకింగ్ అలవాటు ఉన్నవారైతేనే బీర్ టేస్ట్‌ను ఎంజాయ్ చేయగలుగుతారని అర్థం. కానీ మోతాదుకు మించి తాగితే బీర్‌తోనూ అనర్థాలు తప్పవు, బీర్ తాగడం అనేది ఇప్పుడు చాలా మాములు విషయం అయిపోయింది, ఒకప్పుడు మందు తాగాలంటే అది చాలా పెద్ద తప్పుగా భావించేవారు, కాని ఇప్పుడు ఫ్రెండ్స్ కలిసిన, క్రికెట్ మ్యాచ్ ఉన్న, పండగలకి చుట్టాలు వచ్చిన, వీకెండ్ అయిన ఖచ్చితంగా బీరు పొంగాల్సిందే అన్నట్టుగా మారిపోయింది కాలం. ఫ్రెండుకు జాబొచ్చినా.. గర్ల్ ఫ్రెండ్ హ్యాండిచ్చినా.. ఇంటికి సుట్టమొచ్చినా.. రాకరాక వానొచ్చినా.. మస్తు..ఖుషీగా ఓపెన్ చేసేది బీర్ బాటిలే. అవును.. బాధైనా, సంతోషమైనా, వేడుకైనా, వేదనైనా బీర్తో షేర్ చేసుకోవడం మనోళ్లకు బాగా అలవాటైపోయింది. అయితే.. బీర్ తాగితే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నాయి కొన్ని స్టడీలు. బావొచ్చినా, బంధువొచ్చినా ఆఖరికి బాధొచ్చినా బీర్ తో వెల్ కమ్ చెప్తారు. చాలామంది. ఇంటికొచ్చిన చుట్టానికి బీర్ తో మర్యాద చేయకపోతే అదొక నామోషీ అని ఫీలవుతుంటారు. మద్యపానం ఆరోగ్యానికి హానికరం .. థియేటర్లో సినిమా స్టార్టవడానికి ముందు ఈ యాడ్, ముఖేష్ యాడ్ ఉండాల్సిందే. కానీ.. మనోళ్లు అవన్నీ పట్టించుకుంటరా? ఇంటర్వెల్ కాంగనే... బయటికి పోయి ఓ దమ్ము గుంజి వస్తారు.. సినిమా అయిపోయి ఇంటికి వెళ్లేటప్పుడు మధ్యలో వైన్? షాపునకు వెళ్లి చల్లటి బీరు తాగి .. ఇంటికి వెళ్లిన తరువాత తల్లో.. పెళ్లామో అరుస్తారని అంతో.. ఇంతో తిని గుర్రుపెడుతారు.

బీర్? తాగితే పొట్ట రాదు..

బీర్ ప్రేమికులందరికీ ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ ఓ వార్త మోసుకొచ్చింది. బీరు తాగితే ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నాయని పరిశోధకులు తెలిపారు. ఈ విషయం ఆ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలిందట. బీర్ తాగితే.. పొట్ట పెరుగుతుందని చాలామంది అనుకుంటారు. అందుకే.. చాలాసార్లు బీర్ తాగాలని ఉన్నా.. పొట్ట వస్తుందేమో అని భయపడి ఇంకో మార్గం చూసుకుంటారు. అయితే.. బీర్ తాగితే పొట్ట రాదని ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైందని సైంటిస్టులు తెలిపారు. బీరులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఆ యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలతో పోరాడుతాయట. శరీరంలో క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఎంజైములతో బీర్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫైట్ చేసి వాటిని నాశనం చేస్తాయట. ఒరెగాన్ యూనివర్సిటీకి చెందిన సైంటిస్టులు చేసిన స్టడీలో ఈ విషయం తేలింది.

మెరుగైన కంటి చూపు కోసం బీర్ ?తాగితే....

గట్టిగా రెండు బీర్లు తాగితే... కళ్లు తిరుగుతాయి. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అని స్కూల్లో చదువుకున్న సోషల్ లెసన్ కళ్లముందు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఈ ముచ్చట పక్కకు పెడితే.. బీరు తాగడం వల్ల వయసు మీద పడిన తర్వాత వచ్చే దృష్టిలోపం సమస్య రాదట. కెనడాలో చేసిన స్టడీలో ఈ విషయం బయటపడింది. ప్రతిరోజూ ఓ గ్లాస్ బీర్ తాగితే.. కంటిచూపు మెరుగవుతుందట. శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు యాక్టివ్ గా పనిచేస్తాయట. అంతేకాదు బీర్ తాగినప్పుడు ఒత్తిడంతా పోతుందట. ఆ సమయంలో బ్లడ్ ప్రెషర్ కూడా అదుపులోకి వస్తుందట. ఇది ఎవరో చెప్పిన ముచ్చట కాదు.. హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు హైబీపీతో బాధపడుతున్న కొంతమందికి బీర్? తాగించి వారు చేసిన అధ్యయనంలో తేలింది.

బీర్ తాగితే గుండెపోటు రాదంట....

మనిషి పదికాలాల పాటు చల్లగా,ఆరోగ్యంగా ఉండాలంటే గుండె బాగుండాలి. దాని పనితీరులో ఏమాత్రం తేడా వచ్చినా... అంతే సంగతులు. బ్రిటీష్ మెడికల్ జర్నల్ పబ్లిష్ చేసిన ఓ ఆర్టికల్‌లో బీర్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 24.7 శాతం తగ్గుతుందని తేల్చారు. ఇందుకు కారణం ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు మేలు చేయడమేనట. లండన్ యూనివర్సిటీ వాళ్లు చేసిన అధ్యయనంలో ... బీర్ తాగడం వల్ల బెల్లీ ఫ్యాట్ వస్తుందనేది అబద్ధం అని తేలింది. కొవ్వు పెరగడం, పొట్ట రావడం సంగతి అటుంచితే... ఇందులోని ఫ్లేవనాయిడ్లు బరువు తగ్గించడానికి తోడ్పడుతాయట.

బీర్ తాగితే కిడ్నీలో రాళ్లు మాయం

శరీరానికి ఎంత ఫైబర్ అందితే.. బాడీఅంత దృఢంగా అవుతుంది. జీవక్రియలు అంత సక్రమంగా జరుగుతాయి. ఈవిషయం ఏ డాక్టరును అడిగినా చెప్తారు. అందుకే.. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్నఆహారం తీసుకొమ్మని సలహా ఇస్తుంటారు.అయితే.. బీర్లో ఫైబర్ పుష్కలంగా దొరుకుతుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. ఇక కిడ్నీల్లో రాళ్లతో బాధపడేవారికి డాక్టర్లు వీలైనంత ఎక్కువ నీళ్లు తాగమని చెప్తారు. దొరికితే కలుషితం కాని స్వచ్ఛమైన కల్లు తాగమని చెప్తారు. కల్లు దొరికితే ఓకే. కానీ... పట్నంలో నాణ్యమైన కల్లు దొరకదు కాబట్టి కిడ్నీల్లో రాళ్లతో బాధపడే వారికి అప్పుడప్పుడు

బీరు తాగమని సలహా ఇస్తారు.ఎందుకంటే బీర్లో రాళ్లు కరిగించే గుణాలున్నాయి. పొటాషియం, మెగ్నీషియం బీరులో పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్లు కరిగించడానికిసహాయపడతాయి.

బీర్ లో బీ విటమిన్?..

ఆరోగ్యంగా ఉండండి..రన్ అవుట్ కాకండి' అంటూ సిగరెట్ యాడ్లో రాహుల్ ద్రావిడ్ చెప్పేమాటలు గుర్తున్నాయా.... బీ-విటమిన్ తక్కువై ఆరోగ్యం విషయంలో కూడా రన్ అవుట్ కావొద్దంటే రోజుకో గ్లాసుబీర్ తాగమని చెప్తున్నారు పరిశోధకులు. బీర్? లో బి-విటమిన్? కంటెంట్? పుష్కలంగాఉంటుంది. కణాల ఆరోగ్యాన్ని బి-విటమిన్లు పెంచుతాయి. ఆరోగ్యానికి మాత్రమే కాదు..అందానికి కూడా బీర్ చాలా ఉపయోగపడుతుంది. వెంట్రుకల ఆరోగ్యం కోసం, పటుత్వం కోసం రకరకాల షాంపూలు, నూనెలు, ప్యాక్లు వాడి అలసిపోయారా? అయితే.. ఈ సారి బీర్ తో మీ జుట్టు కడిగిచూడండి. తేడామీరే గమనిస్తారు. అల్రెడీ మార్కెట్లో బీర్ షాంపూలు దొరుకుతున్నాయి కదా...

దయాబెటిస్...

బీర్లలో ఉండే ఆల్కహాల్ ఇన్సులిన్ సెన్సిటీవిటీని అధికం చేస్తుందట. దీని వల్ల దయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయట. 2011లో హార్వర్డ్? యూనివర్సిటీ పరిశోధకులు చేసిన ఓ రీసెర్చ్ ప్రకారం తరచూ తగిన మోతాదులో బీర్లను తాగుతున్న వారిలో టైప్ 2 దయాబెటిస్ వచ్చే అవకాశాలు 25 శాతం వరకు తగ్గుముఖం పట్టాయట. బీర్లలో ఉండే సాల్యుబుల్ ఫైబర్ దయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తుందట.ఏదైనా సరే మోతాదుగా తీసుకుంటే ఎటువంటి అనర్దాలు ఉండవు, మోతాదు మించితేనే అనారోగ్యం పాలు కావాల్సివస్తుంది, కాని బీరుని మితంగా తీసుకుంటే చాలా ఉపయోగాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఆరోగ్యంగా ఉన్న మగ లేదా ఆడ మనిషి రోజుకు 12 ఔన్సుల (దాదాపు 350 ఎంఎల్) మోతాదులో బీర్ తాగితే దాంతో ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయట. ఎన్ని బెనిఫిట్స్ ఉన్న తక్కువ మోతాదులో తాగితేనే అవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి, అదే పనిగా ఎక్కువ మోతాదులో బీర్లు తాగితే హార్ట్ సమస్యలతో పాటు, కిడ్నీ సమస్యలు వచ్చే ఆవకాశం ఉందని వైద్య నిపుణులు చెప్తున్నారు, సూపర్ స్టార్ రజినికాంత్ చెప్పిన్నట్టుగా భోజనం అయిన.. బీరు అయిన మితంగా తీసుకుంటేనే ఔషదం.... అమితంగా తీసుకుంటే విషం అని గుర్తుపెట్టుకోండి.

# నీలి చీరలో మృణాల్ అందాల మాయ



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్.

తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకు పోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది. రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. "దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది.

ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు.మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది. 'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది.

ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది.


**ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది.**

హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్ 2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది.

ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది.

ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.


# మత్తెక్కించే కళ్ళతో ఆకట్టుకుంటున్న ఐశ్వర్య మీనన్!





ఐశ్వర్య మీనన్..ఈ పేరు పెద్దగా తెలుగు వారికి తెలియకపోవచ్చు. ఎందుకంటే టాలీవుడ్ లో పేరున్న సినిమాలేవి ఈ హీరోయిన్ కి ఇంకా పడలేదు. టాలీవుడ్ లో గుర్తింపు కోసం పాకులాడుతూనే ఉంది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా సోషల్ మీడియా ఖాతాలో పెట్టిన హాట్ ఫోటోలు కుర్రకారుకు మత్తెక్కిస్తున్నాయి. తాజాగా ఐశ్వర్య మీనన్ అద్దం ముందు నిల్చొని ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ప్రస్తుతం ఐశ్వర్య మీనన్ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ఫోటోలు కుర్రకారుని మెస్మరైజ్ చేస్తున్నాయి. ఈ ఫోటోలలో అద్దం ముందు నిల్చున్న ఐశ్వర్య మీనన్ హాట్ ఫోజులు పెట్టి నడుము అందాలను హైలెట్ చేసింది.. పైన చిన్న టాప్ కింద జీన్స్ ప్యాంట్ తో ఫోటోలకు ఫోజులిచ్చిన ఐశ్వర్య మీనన్ అందాలకు చాలామంది నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ హీరోయిన్ హాట్ ఫోజులకు హాట్ హాట్ కామెంట్స్ కూడా పెడుతున్నారు. అలా సింపుల్ డ్రెస్ లో హెయిర్ లీవ్ చేసి సాదాసీదా లుక్ తోనే ఐశ్వర్య మీనన్ తన చూపులతో మత్తెక్కిస్తుంది. కిల్లింగ్ లుక్స్ తో ఈ హీరోయిన్ ఉన్న ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. అలాగే మిర్రర్ ఒక గొప్ప మిత్రుడు అలాగే విమర్శకుడు అన్నట్లుగా ఓ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఐశ్వర్య మీనన్ ఫోటోలు నెట్టింట్లో వైరల్ గా మారడంతో ఈ ఫోటోస్ చూసిన నెటిజన్లు ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ చాలా అందంగా ఉన్నావు అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఐశ్వర్య మీనన్ ఫొటోల గురించి పక్కన పెడితే..ఆమె తమిళ ఇండస్ట్రీ ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. అలా కాదలిల్ సోదుప్పువదు ఎప్పడి అనే సినిమాతో తమిళ్ ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తెలుగులో లవ్ ఫెయిల్యూర్ అనే సినిమా చేసినప్పటికీ ఈ మూవీ ఐశ్వర్య మీనన్ కి అంత గుర్తింపు తెచ్చిపెట్టలేదు. దాంతో తెలుగులో ఆఫర్స్ రాకపోవడంతో మళ్లీ తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో వరుస సినిమాలు చేసింది. అలా చివరికి తెలుగులో మళ్లీ రవితేజ హీరోగా నటించిన ఖిలాడి మూవీ లో ఆఫర్ వచ్చింది. ఈ సినిమా తర్వాత నిఖిల్ హీరోగా చేసిన స్పై, ఆర్ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ హీరోగా చేసిన భజే వాయువేగం సినిమాలో నటించింది. కానీ ఐశ్వర్య మీనన్ ఇన్ని సినిమాలు చేసినా ఇప్పటివరకు అయితే హీరోయిన్ గా అంత గుర్తింపు అయితే రాలేదు. మరి ముందు ముందు ఈ హీరోయిన్ ఎంచుకునే సినిమాలైనా ఈమెకు పేరు తెచ్చి పెడతాయో లేదో చూడాలి. ఐశ్వర్య మీనన్ కేవలం సినిమాలు మాత్రమే కాకుండా సీరియల్స్, పలు వెబ్ సిరీస్ లలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఇక ఈ హీరోయిన్ అప్ కమింగ్ సినిమాల విషయానికి వస్తే.. మలయాళం లో భజూకా అనే సినిమా తప్ప ఈ హీరోయిన్ చేతిలో వేరే సినిమాలు లేవని తెలుస్తోంది.అలా సినిమాల్లో ఆఫర్స్ కోసం సోషల్ మీడియాలో తన హాట్ ఫోటోలతో పిచ్చెక్కిస్తోంది.

## బర్త్ డే స్పెషల్.. ఆకట్టుకుంటున్న ప్రియా ప్రకాష్ వారియర్!






ప్రియా ప్రకాష్ వారియర్.. కన్నుగీటుతూ ఒక్క వీడియోతో దేశవ్యాప్తంగా భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తన నటనతో.. అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. అతి తక్కువ సమయంలోనే భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈమె.. అటు గ్లామర్ షో చేస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే నిన్న ప్రియా ప్రకాష్ వారియర్ పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె మిత్రుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను చాలా ఘనంగా జరుపుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పింక్ కలర్ ఫ్రాక్ లో అందాలు ఆరబోస్తూ చాలా గ్రాండ్ గా పుట్టినరోజు వేడుకలను జరుపుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోతో పాటు ఫోటోలను కూడా ఇన్స్టాగ్రామ్ వేదికగా తాజాగా పంచుకోవడంతో ఈ విషయం తెలిసి అభి మానులు, నెటిజన్లు ప్రియా ప్రకాష్ వారియర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రియా ప్రకాష్ వారియర్ కు సంబంధించిన ఈ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ప్రియా ప్రకాష్ వారియర్ 'ఒరు ఆదర్ లవ్' సినిమాలో కన్ను గీటు వీడియోతో కొన్ని సెకన్ల వ్యవధిలోనే నెట్టింట సంచలనం సృష్టించింది. ఒక్క రాత్రిలోనే సెలబ్రిటీ హోదాను దక్కించుకున్న ఈమె అప్పట్లో వైరల్ అవ్వడమే కాకుండా కుర్రకారుకు ఫేవరెట్ హీరోయిన్గా కూడా మారిపోయింది. ఈ వీడియోతో ఈమెకు టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు వరుసగా అవకాశాలు తలుపు తట్టాయి.. అయితే ఈమె మాత్రం ఏది పడితే అది చేయకుండా ఆచితూచి అడుగులు వేస్తూ కథలను ఎంపిక చేసుకుంటోంది. తొలిసారి నితిన్ హీరోగా వచ్చిన చెక్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమా తర్వాత మళ్లీ మలయాళంలో బిజీగా మారిపోయింది. తెలుగులో చాలాకాలం తర్వాత మెగా మల్టీస్టారర్ మూవీ 'బ్రో' సినిమాలో నటించినది. అయితే ఈ సినిమా కూడా డిజాస్టర్ గా నిలిచింది. ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రంలో నటించింది. ఇందులో అజిత్ కుమార్ కూడా నటించారు. ఈ సినిమాలో కీలక పాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ పరవాలేదు అనిపించుకుంది. అలాగే బాలీవుడ్లో త్రీ మంకీస్, లవ్ హ్యాకర్ వంటి చిత్రాలలో నటించిన ఈమె కన్నడ చిత్రం విష్ణు ప్రియ వంటి ప్రాజెక్టులో కూడా ప్రస్తుతం బిజీగా ఉంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అటు క్రేజీ ఫోటోషూట్స్ తో ఇటు డాన్స్ వీడియోలతో ఆకట్టుకునే ఈమె.. ఇటీవల ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్యూడ్ సినిమాలో పాట పాడి తన గాత్రంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది.

## రకుల్ రెడ్ హాట్ శారీ లుక్ వైరల్

:

తనకంటే వయసులో చాలా సీనియర్ అయిన అజయ్ దేవగన్ సరసన నటిస్తోంది రకుల్ ప్రీత్ సింగ్. దేదే ప్యార్ దే సీక్వెల్ (దే దే ప్యార్ దే 2) ఇటీవల నిరంతరం చర్చల్లోకి వస్తోంది.

ఈ చిత్రంలోని మొదటి పాట జూమ్ పరాబి తాజాగా విడుదలైంది. ఇందులో అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్, యో యో హనీ సింగ్ నటించారు. ఇది రొటీన్ సాంగ్.. కానీ దీనిలో హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ట్రాక్ లో కవ్వాలి వైబ్స్ ఆకర్షించాయి. ఇక పాటలో నర్తించిన స్టార్లు పాదాలతో వైన్ గ్లాస్ ని ఒలికిపోకుండా కదిలించే సీన్ ఆకట్టుకుంది.

విడుదలకు ముందే అభిమానులు ఇలాంటి వాటిని ఆసక్తిగా చూస్తున్నారు. అయితే ఈ పాటలో రకుల్, దేవగన్ ల హుక్ స్టెప్ లను మించి రకుల్ గ్లామర్ ఎలివేషన్ కేంద్రక ఆకర్షణగా మారింది.

ఎరుపు రంగు కోక రవికెలో రకుల్ ఎంతో అందంగా కవ్విస్తోంది. నాభి అందాలను, మెడ సొగసును ఆవిష్కరిస్తూ రకుల్ క్లాసీ స్టెప్పులతో అదరగొట్టేసింది. ప్రస్తుతం రకుల్ యూనిక్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో సునామీలా దూసుకుపోతోంది. రకుల్ స్వతహాగా ఫిట్‌నెస్ ఫ్రీక్ గనుక, టోన్డ్ అందాలు గుబులు పుట్టిస్తున్నాయి.

జూమ్ షరాబి పాటను టి-సిరీస్ - లవ్ ఫిల్మ్స్ సంయుక్తంగా విడుదల చేశాయి. కొందరు మధ్య వయస్కులు నైట్ క్లబ్ లో చేరాక అక్కడ ఎలాంటి రచ్చ చేసారన్నదే ఈ పాట థీమ్.

అశ్విందర్ సింగ్- అజీజ్ నజాన్ రూపొందించిన %-%ఝూమ్ బరాబర్ ఝూమ్ షరాబి%-% అనే కవ్వాలి పాటలో హనీ సింగ్ ప్రదర్శన మరో ఆకర్షణ. %-%దే దే ప్యార్ దే 2%-% నవంబర్ 14న థియేటర్లలో విడుదల కానుంది.



# కొండ చిలువను ఆభరణంలా ధరించి పీసీ గట్స్



: ప్రియాంక చోప్రా సాహసం చూస్తుంటే కచ్చితంగా %-%డేరింగ్ క్వీన్%-% అని పొగిడేయకుండా ఉండలేరు. అంత పెద్ద కొండ చిలువను మెడలో ఆభరణంలా ధరించి హాయిగా నవ్వులు చిందిస్తూ కనిపించింది. అత్యంత భారీగా చూస్తుంటేనే భయపెడుతోంది ఆ కొండచిలువ. కానీ ప్రియాంక చోప్రా తన పెంపుడు పెట్ పైథాన్ తో వ్యవహరించినట్టు, సరదాగా దానితో ఆటలాడుకుంటోంది. నిక్ జోనాస్ కి పరిచయం చేస్తూ అతడిని కూడా ఆట పట్టించేస్తోంది. అంత పెద్ద మొగోడు నిక్ ఈ భారీ సరీసృపాన్ని చూసి భయపడిపోతున్నాడు. ఇక పబ్లిక్ లో ఈ భార్యా భర్తలిద్దరూ ఓ చోట చేరితే ఉండే రచ్చ అంతా ఇంతా కాదని మరోసారి నిరూపణ అయింది. ఆ ఇద్దరి మధ్యా ఫన్, హాస్యం, కెమిస్ట్రీ ఎప్పటిలానే అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రియాంక చోప్రా కొండ చిలువలతో ఆడుకోవడం ఇదే మొదటిసారి కాదు.. వాటితో తన చెలిమికి సంబంధించిన కొన్ని ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేసింది. అలాగే భారీ కొండ చిలువను మెడలో వేసుకుని చిద్విలాసంగా నవ్వులు చిందిస్తున్న వీడియోను కూడా షేర్ చేసింది. తన భర్త, గాయకుడు నిక్ జోనాస్ - కొత్త ఆభరణాలను ప్రేమిస్తున్నాను బేబ్! - అని వ్యాఖ్యానించగా, దానికి ప్రియాంక - ధన్యవాదాలు.. ఇది సర్పెంటైన్ - అని సమాధానం ఇచ్చారు. భార్యా భర్తల మధ్య ఛమత్కారం, సరసం కూడా ఆకట్టు కుంటున్నాయి.

ఇలా మెడలో కొండ చిలువను ధరించడం ఇప్పుడే మొదటిసారి కాదు. పీసీ గతంలోను ఇలాంటి సాహసాలతో అలరించింది. అందుకు సంబందించిన త్రోబ్యాక్ స్నాప్‌షాట్‌లను కూడా చూపించింది. ఓ సందర్భంలో మెడలో పసుపు రంగు కొండ చిలువను ధరించిన ఫోటోగ్రాఫ్, అలాగే నల్లటి భారీ పామును పట్టుకున్న ఫోటోగ్రాఫ్ కూడా ఈ ఆల్బమ్ లో కనిపించాయి. పీసీ చాలా ధైర్యంగా నాగుపామును కూడా పట్టుకుని కనిపించింది.

ఇలా పాములతో పీసీ సావాసం చేస్తూ, ధైర్యాన్ని ప్రదర్శిస్తున్న తీరుకు నెటిజనుల నుంచి ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రియాంక చోప్రా ప్రస్తుతం మహేష్ సరసన భారీ యాక్షన్-అడ్వెంచర్ లో



నటిస్తోంది. ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ తరహాలో నవ్య పంథా కథనంతో ఫారెస్ట్ అడ్వెంచర్ ఆకట్టుకుంటుందని దర్శకుడు రాజమౌళి చెబుతున్నారు. ఈ చిత్రం 2027 లో విడుదల కానుంది. - జడ్జిమెంట్ డే - అనే కామెడీ చిత్రంలోను పీసీ నటిస్తోంది. ఇందులో జాక్ ఎఫ్రాన్, విల్ ఫెర్రెల్ ,రెజీనా హాల్ నటీనటులు. - ది బ్లఫ్ - అనే యాక్షన్ చిత్రంలో 19వ శతాబ్దపు మాజీ పైరేట్ గాను నటిస్తోంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .